# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 302 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 16-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




17 మెడికల్ కాలేజీల హామీని నిలబెట్టుకోలేదు



పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం : మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి

# అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడొద్దు

- పోలవరం ఎమ్మెల్యే బాలరాజుతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- పోలవరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అమరావతి: 'ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో ఏ దశలోనూ రాజీ పడకూడదు. గెలిచిన ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రజలకు సంతృప్తి కలిగించేలా పని చేయాలి' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధితో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. దీనిలో భాగంగా జనసేన ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరితో ఆయన విడివిడిగా (వన్ టూ వన్) భేటీ కానున్నారు. శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో తొలి సమావేశం నిర్వహించారు.

# మార్చి 31కల్లా నక్సలిజాన్ని అంతమొందిస్తాం

- సాయుధ వామపక్ష ఉద్యమం నిరుపయోగం
- శాంతి మాత్రమే అభివృద్ధి బాటల్ని పరుస్తుంది
- ఛత్తీస్‌గఢ్‌లో అమిత్ షా పునరుద్ఘాటన




రాయపూర్: నక్సలిజం నల్లతాచు పడగనీడ కారణంగా దేశంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోయాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా మిగతా..2లో




## భక్తులకు 'ఏఐ చాట్‌బాట్' సేవలు వచ్చేస్తోంది... శ్రీవారి 'ఏఐ' సేవక్

15 రోజుల్లో అందుబాటులోకి

13 భాషల్లో సమాచారం..

క్షణాల్లో సమాధానం

తిరుపతి: వారణాసి నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి రావాలనుకున్న ఓ భక్తుడికి సేవా టికెట్లపై సందేహం వచ్చింది. కాల్ సెంటర్‌కు ఫోన్‌చేస్తే లైన్ బిజీ. పోనీ మెయిల్ పెడదామంటే సమాధానం అనుకున్న సమయానికి వస్తుందో లేదో తెలియదు. ఇంగ్లిష్, హిందీ అంతంత మాత్రమే వచ్చు.. తన మాతృభాషలో సమాచారం దొరకదు. ఇది తిరుమల వచ్చే చాలామంది భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బంది.. మిగతా..2లో



## రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం: పురందేశ్వరి

- ఎన్టీఆర్ చారిత్రక పోరాటానికి స్వర రూపం.. ఘనంగా ఆడియో బుక్ విడుదల
- పోజైరైన ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి
- ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనదని వెల్లడి
- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు నిలిచిపోతుందని ఉద్ఘాటన



## ఏపీ రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు గుడ్ న్యూస్

- అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ల పునరుద్ధరణ
- 4,929 మంది లబ్ధిదారులకు తిరిగి ప్రయోజనం
- నెలకు రూ.5 వేల చొప్పున సాయం అందించేందుకు నిర్ణయం
- త్వరలో దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపట్టిన అధికారులు
- గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్న సీఆర్‌డీఏ

## అక్కడ ఆగమాగం.. ఇక్కడ అమోఘం

కోల్‌కతాలో మెస్సి పర్యటన గందరగోళం

హైదరాబాద్‌లో సూపర్ సక్సెస్




హైదరాబాద్: మెస్సి మెస్సి మెస్సి.. కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులందరికీ ఇదే జపం! ఈ ఆట గురించి పెద్దగా తెలియని వాళ్లు సైతం అతడి రాక కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన పరిస్థితి! కానీ దేశంలో ఫుట్‌బాల్‌ను అమితంగా ప్రేమించే నగరమైన కోల్‌కతాలో ఈ సాకర్ మాంత్రికుడి ఈవెంట్ అస్తవ్యస్తంగా మారి, తీవ్ర గందరగోళం నెలకొన్న సమయాన.. మెస్సికిది విఫల పర్యటన కాబోతోందా? తర్వాతి కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయా? అని ఎన్నో అనుమానాలు! మిగతా..2లో

## రూ.108 @ రూ.11,461

చిత్రంలో కనిపిస్తున్న రూ.108 నాణెం నిజమైనదే. శ్రీఉత్తరాది పీఠానికి చెందిన శ్రీసత్య ప్రమోద తీర్థ స్వామీజీ 108వ జయంతిని పురస్కరించుకొని 40 గ్రాముల వెండితో తయారు చేసిన ఈ నాణేన్ని ఆగస్టులో కేంద్రం విడుదల చేసింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన నాణేల సేకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ హైదరాబాద్ టంకశాల నుంచి రూ.11,461 చెల్లించి దాన్ని కొనుగోలు చేశారు.




# దేశంలో ఎగుమతుల విలువల రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం

- గుజరాత్ ఫస్ట్.. చండీగఢ్ లాస్ట్
- ఎగుమతులు అదుర్స్
- ఎగుమతుల విషయంలో తెలంగాణ గణనీయ వృద్ధిని సాధిస్తోంది
- ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా రాష్ట్ర ఎగుమతుల విలువలో పెరుగుదల
- 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి ఎగుమతుల మొత్తం విలువ 14,026 మిలియన్ డాలర్లు
- 2024 - 25లో అది 19,123 మిలియన్ డాలర్లకు చేరింది




హైదరాబాద్: ఎగుమతుల విషయంలో తెలంగాణ గణనీయ వృద్ధిని సాధిస్తోంది. ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా రాష్ట్ర ఎగుమతుల విలువలో పెరుగుదల నమోదయింది. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి ఎగుమతుల మొత్తం విలువ 14,026 మిలియన్ డాలర్లు కాగా.. 2024 - 25లో అది 19,123 మిలియన్ డాలర్లకు చేరిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గణాంకాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆర్‌బీఐ శుక్రవారం విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ - 2024- 25లో గత ఎనిమిదేళ్ల (2017 - 18 నుంచి) ఎగుమతుల గణాంకాలను వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో ఎగుమతుల విలువలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం లభించింది.

మిగతా..2లో



## తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

- ఎమ్మెల్యే హరీశ్ రావు
- డబ్బు సంచులతో ప్రలోభ పెట్టారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణ
- ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు చూశారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని వ్యాఖ్య

## ఏపీ ప్రాజెక్టును అడ్డుకోండి.. మా వాటికి అనుమతులివ్వండి



- పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి
- పాలమూరు-రంగారెడ్డి తొలిదశకు అనుమతులు ఇవ్వాలని కోరిన ఉత్తమ్
- ఏపీ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్న తెలంగాణ ప్రభుత్వం
- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును నిలువరించాలని కేంద్రానికి వినతి

రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు కోరిన తెలంగాణ

## అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు.. ఇద్దరి మృతి

మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు



పరీక్షల సమయంలో ఇంజినీరింగ్ భవనంలో ఘటన

నిందితుడి కోసం భారీ ఎత్తున కొనసాగుతున్న పోలీసుల గాలింపు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి

## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు: డీకే శివకుమార్

జనవరి 6న డీకే శివకుమార్ సీఎం అవుతారన్న ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్



సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

ఇక్బాల్ పై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్య

పార్టీలో గ్రూపులు లేవని, తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని డీకే స్పష్టీకరణ

## ఏపీ ప్రాజెక్టును అడ్డుకోండి..

# మా వాటికి అనుమతులివ్వండి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును తక్షణమే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లకుండా కేంద్ర జల సంఘం సహా ఇతర సంస్థలను నియంత్రించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి కార్యదర్శి వి.ఎల్.కాంతారావుకు లేఖ రాశారు. పాత పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకే పేరు మార్చి, డీపీఆర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. వరద నీటిపై ఆధారపడిన ఈ ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయని గుర్తుచేశారు. ఈ అంశంపై రేపు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి ప్రతిగా తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దని ఏపీ ప్రభుత్వం కేవియట్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఒకవైపు ఏపీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూనే, తమ రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని తెలంగాణ కోరింది. మైనర్ ఇరిగేషన్ కింద ఆదా చేసిన 45 టీఎంసీల నీటితో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తొలిదశకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేందుకు భూసేకరణ చేపట్టడాన్ని నిలువరించాలని కోరింది. వీటితో పాటు సమ్మక్కసాగర్ డీపీఆర్‌కు తుది అనుమతులు, ప్రాణహిత-చేవెళ్ల, సీతారామ, ముక్తేశ్వర్ వంటి పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విన్నవించింది.

# దేశంలో ఎగుమతుల విలువల రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం

మొదటి పేజీ తరువాయి

ఐటీ, ఫార్మానే కీలకం

తెలంగాణ రాష్ట్రం నుంచి ఎక్కువగా ఫార్మా, ఐటీ రంగాల నుంచే ఎగుమతులు జరుగుతున్నాయి. ఈ రెండు రంగాల నుంచి డ్రగ్ ఫార్ములేషన్లు, బల్క్ డ్రగ్స్, సాఫ్ట్‌వేర్ సంబంధిత ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2024 - 25లో ఐటీ ఉత్పత్తుల ఎగుమతులున్న రాష్ట్రాల్లోనే ఎక్కువగా పెరుగుదల నమోదైంది.. తెలంగాణకు ఐటీకి తోడు ఫార్మా ఎగుమతులు భారీగా ఉండటం వల్ల ఆర్థిక పెరుగుదల నమోదైందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇంజినీరింగ్ సామగ్రి, రసాయనాలు, ఏరోస్పేస్ పరికరాలతోపాటు విత్తనాలు, బియ్యం, పత్తి లాంటి వ్యవసాయ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా తెలంగాణ నుంచి కొనసాగుతున్నట్లు ఆర్‌బీఐ నివేదిక తెలిపింది.

గుజరాత్ ఫస్ట్.. చండీగఢ్ లాస్ట్

దేశంలోనే అత్యధికంగా గుజరాత్ నుంచి ఎగుమతులు జరుగుతున్నట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి. 2017 - 18లోనే దాదాపు 70 మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు చేసిన ఆ రాష్ట్రం.. 2024 - 25 నాటికి 1,16,332 మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను ఇతర దేశాలకు పంపింది. అయితే గత మూడేళ్లుగా గుజరాత్ ఎగుమతుల విలువల్లో తగ్గుదల నమోదవుతోంది. 2022%~%23లో 1.46 లక్షల మిలియన్ డాలర్లుగా ఉన్న గుజరాత్ ఎగుమతులు.. ఆ తర్వాతి ఏడాదిలో 1.34 లక్షలకు, దాని తర్వాతి ఏడాదిలో 1.16 లక్షల మిలియన్ డాలర్లకు తగ్గాయి. ఇక కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్ దేశంలోకెల్లా ఎగుమతుల విలువలు అతితక్కువగా ఉన్నాయి. 2024 - 25లో అక్కడి నుంచి జరిగిన ఎగుమతుల మొత్తం విలువ 14 మిలియన్ డాలర్లు మాత్రమే. మరోవైపు తెలంగాణ కంటే ఎక్కువ ఎగుమతుల విలువ నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ నిలిచాయి.

# భక్తులకు 'ఏఐ చాట్‌బాట్' సేవలు

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి నిరీక్షణకు, భాషాపరమైన ఇబ్బందులకు చెక్‌పెడుతూ.. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే కోట్ల మంది భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా తితిదే మరో ముందడుగు వేసింది. ఇప్పటికే ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉండగా.. భక్తుల సందేహాలను తక్షణం నివృత్తి చేసేందుకు, డిజిటల్ సేవలను మరింత చేరువ చేసేందుకు ఏఐ ఆధారిత 'చాట్‌బాట్'ను మరో 15 రోజుల్లో అందుబాటులోకి తీసుకురానుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహకారం, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) క్లౌడ్ వేదికగా ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానుంది.

మానవ ప్రమేయం లేకుండా..

ప్రస్తుతం తితిదే కాల్ సెంటర్లు, ఈమెయిళ్లు, సామాజిక మాధ్యమాల ద్వారా భక్తులు పెద్దఎత్తున వినతులు, ప్రశ్నల రూపంలో సంప్రదిస్తున్నారు. దర్శన టికెట్లు, వసతి, రవాణా, రిఫండ్ వంటి అంశాలపై భక్తులు అడుగుతున్న సందేహాలకు సమాధానం ఇవ్వడంలో మానవ వనరుల పరిమితులతో జాప్యం జరుగుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు 24 గంటలూ నిరంతరాయంగా పనిచేసే ఏఐ చాట్‌బాట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఏటా రూ.50 లక్షల వ్యయం

క్లౌడ్ సేవల కోసం నెలకు సుమారు రూ.4 లక్షల చొప్పున, ఏడాదికి పన్నులు మినహాయించి దాదాపు రూ.50 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా. వినియోగాన్ని బట్టి ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిపేలా తితిదే బోర్డు నిర్ణయం తీసుకుంది.

సేవలు ఇలా

ఇది ఒకేసారి వేల సంఖ్యలో భక్తులతో సంభాషించగలదు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 భారతీయ భాషల్లో సేవలందించనుంది. దర్శన టికెట్ల బుకింగ్ ప్రక్రియలో మార్గనిర్దేశం చేయడంతో పాటు రియల్ టైమ్ సమాచారం అందిస్తుంది. టైప్ చేయడమే కాకుండా.. స్పీచ్ టు టెక్స్ట్, 'టెక్స్ట్ టు స్పీచ్' వంటి ఆధునిక ఫీచర్లు ఉండనున్నాయి.

# అక్కడ ఆగమాగం.. ఇక్కడ అమోఘం

మొదటి పేజీ తరువాయి

అని ఎవ్వో అనుమానాలు! కానీ ఉదయం కోల్‌కతా నేర్పిన పాఠంతో రాత్రి మెస్సి ఈవెంట్‌ను పకడ్బందీగా నిర్వహించి సాకర్ ప్రియులను అమితానందంలో ముంచెత్తింది మన హైదరాబాద్! మెస్సి మాయాజాలానికి ఉప్పల్ స్టేడియంలోని 40 వేల మంది అభిమానులు ఉప్పొంగిపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అర్జెంటీనా దిగ్గజం ఆడిన సరదా ఆట కాబాళ్లనంత కిక్కిచ్చింది. ఆట మాత్రమే కాక మెస్సి ప్రతి అడుగూ స్టేడియాన్ని హోరెత్తించింది. కోల్‌కతా అనుభవంతో మెస్సిని ఎక్కువమంది చుట్టుముట్టకుండా 'సెక్యూర్' వలయంతో అభిమానులు అతణ్ని తనివితీరా చూసుకున్నారు. మెస్సి ప్రతి కదలికా ఆస్వాదించారు. హైదరాబాద్ ఈవెంట్ ఏ గందరగోళం లేకుండా, ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా సాగడంతో మెస్సి హాపీగా ఆస్వాదించాడు. తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారత అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాడు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్న కార్యక్రమంలో అర్జెంటీనాకే చెందిన రోడ్రిగో డి పాల్, ఉరుగ్వే స్టార్ ఆటగాడు లూయిస్ సువారెజ్ సైతం సందడి చేశారు.

**అభిమానుల్లో జోష్.. చిన్నారులు ఖుష్**

దేశంలో ఫుట్‌బాల్‌కు అత్యంత ఆదరణ ఉన్న నగరం కోల్‌కతా. మూడు రోజుల భారత పర్యటనను అక్కడి నుంచే మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది మెస్సి బృందం. దీంతో ఆరంభమే అదిరిపోతుందని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా సాల్ట్ లేక్ స్టేడియంలో మెస్సి ఈవెంట్ గందరగోళంగా మారింది. వేల రూపాయలు ఖర్చు పెట్టి టికెట్లు కొన్న అభిమానులకు సరిగా మెస్సి దర్శనం కూడా జరగలేదు. రాజకీయ నాయకులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున మెస్సిని చుట్టుముట్టడంతో ఆ కార్యక్రమంలో ఏదీ ప్రణాళిక ప్రకారం సాగలేదు. కానీ ఉదయం ఆ గందరగోళం తర్వాత రాత్రి హైదరాబాద్‌లో మాత్రం మెస్సి ఈవెంట్ ఎంతో ఆహ్లాదభరితంగా, స్ఫూర్తిదాయకంగా సాగింది. ఎంతో ఖర్చు పెట్టి ఈ ఈవెంట్‌కు వచ్చిన అభిమానులకు పూర్తి సంతృప్తినిచ్చేలా మెస్సి మైదానంలో గంట పాటు సందడి చేశాడు. మరోవైపు చిన్నారుల్లో ఎంతో స్ఫూర్తి నింపేలా ఈ ఈవెంట్లో కొన్ని ముఖ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎగ్జిబిషన్ మ్యాచ్, పెనాల్టీ షూటౌట్‌లో సందడి చేయడంతో పాటు మెస్సి, రోడ్రిగో, సువారెజ్ చిన్నారులకు ఫుట్‌బాల్ చిట్కాలు నేర్పించారు. స్టేడియంలో మూడు చోట్ల ఏర్పాటు చేసిన క్లినిక్‌లలో పిల్లలతో కలిసి డ్రిబ్లింగ్.. పాస్‌లు ఆడారు. చిన్నారులకు ఫుట్‌బాల్ ఎలా ఆడాలో ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. ఫుట్‌బాల్‌ను నియంత్రించడం, పాస్ ఇవ్వడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పిల్లలకు చూపించారు. ఓవైపు సీఎం రేవంత్‌రెడ్డి, మరోవైపు మెస్సి.. ఆ ఇద్దరి మధ్యలో పిల్లలు.. బంతిని ఒక్కొక్కరు మరోవైపు కిక్ కొడుతూ స్టేడియంలోని అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. చిన్నారులతో కలిసి మైదానంలో నిమిషాలు పాటు ఫుట్‌బాల్ ఆడిన మెస్సి.. వారికి సూచనలు ఇస్తూ ప్రోత్సహించారు. ఫుట్‌బాల్ దిగ్గజం ఇచ్చిన సూచనలతో పిల్లల ఉత్సాహం రెట్టింపైంది. సుమారు 20 నిమిషాల పాటు రేవంత్, మెస్సి, రోడ్రిగో, సువారెజ్‌లు పిల్లలతో సరదాగా గడిపారు. వాళ్లతో ఫొటోలు తీసుకున్నారు. స్టేడియమంతా తిరుగుతూ అభివాదం చేశారు. స్టాండ్స్‌లోకి ఫుట్‌బాల్‌లు తరలిస్తూ అభిమానుల్లో జోష్ నింపారు.

మెస్సితో 'లక్ష్య' అమూల్య ఆట

అర్జెంటీనా దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనల్ మెస్సిని చూడాలని వేలమంది అభిమానులు తపించారు. కానీ కొంతమంది చిన్నారులకు అతడితో ఆడే అవకాశం కూడా దక్కింది. వారిలో 'ఈనాడు' లక్ష్య క్రీడాకారిణి అమూల్య నందిని కూడా ఉంది. శనివారం ఉప్పల్ స్టేడియంలో మెస్సి జట్టుతో జరిగిన స్నేహపూర్వక మ్యాచ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని సింగరేణి ఆర్ఆర్ జట్టుకు నందిని ప్రాతినిధ్యం వహించింది.

# అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడొద్దు

మొదటి పేజీ తరువాయి

పోలవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. పెండింగ్ పనుల గురించి తెలుసుకున్నారు. నియోజకవర్గానికి దక్కిన నామినేటెడ్ పోస్టుల అంశాన్ని ఉప ముఖ్యమంత్రి చర్చించారు.

ఎమ్మెల్యేలే సమస్యల్ని గుర్తించి, పరిష్కరించాలి

'అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఎమ్మెల్యేలూ ఆ దిశగా వెళ్లాలి. ఐఎస్ జగన్నాథపురం పర్యటనకు వచ్చినప్పుడు తిమ్మనకుంట- గవరవరం రోడ్డు లేక రెండు దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న అంశాన్ని ఒక మహిళ నా దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి సమస్యలను ఎమ్మెల్యేగా గుర్తించి పరిష్కరించేలా పని చేయాలి' అని పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యేతో అన్నారు. కూటమి ధర్మాన్ని అనుసరిస్తూనే జనసేన పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విస్తృతం చేయాలని చెప్పారు. పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే బాలరాజు ఉప ముఖ్యమంత్రికి అందించారు. సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ఆయన ప్రతిజ్ఞచేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా కేంద్రం జగ్‌దల్పూర్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం జరిగిన బస్తర్ ఒలింపిక్ - 2025 క్రీడోత్సవ ముగింపు వేడుకలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. "ఆయుధం చేతబట్టిన నక్సలైట్లు నక్సలిజం పేరుతో సాధించింది ఏమీ లేదు. నక్సలిజం అనేది ఇటు సాయుధులకు ఉపయోగపడలేదు. అటు గిరిజనులకూ అక్కరకు రాలేదు. సాయుధ భద్రతాబలగాలకూ ఎలాంటి ప్రయోజనంలేని పనికిమాలిన పనిగా నక్సలిజం తయారైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటోతేదీలోపు దేశంలో నక్సలిజంను అంతం చేస్తాం. ఏడు జిల్లాల సమాహారంగా ఉన్న బస్తర్ రీజియన్‌ను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దుదాం.

## మార్చి 31కల్లా నక్సలిజాన్ని

# అంతమొందిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఇకనైనా సీపీఐ(మావోయిస్ట్) ఉద్యమకారులు ఆయుధాలు విడనాడి సమాజ ప్రధాన స్రవంతితో కలిసి నడవాలి. దారితప్పిన యువతను పునరావాస పథకం ద్వారా మళ్లీ గాడినపెడతాం. గౌరవప్రద జీవితం గడిపే అవకాశం కల్పిస్తాం. ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు పడాలంటే ఒక్క శాంతితోనే సాధ్యం. బస్తర్ ఒలింపిక్ - 2024 చూడ్డానికి వచ్చా. ఈసారి కూడా బస్తర్ ఒలింపిక్ - 2025 వీక్షించేందుకు విచ్చేశా. వచ్చే ఏడాది బస్తర్ ఒలింపిక్ - 2026 చూడ్డానికి వచ్చేటప్పటికి ఈ ప్రాంతంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. ఛత్తీస్‌గఢ్‌లో మాత్రమేకాదు యావత్ భారతావని నుంచి దానిని తరిమేస్తాం. 2026 మార్చి 31కల్లా దేశవ్యాప్తంగా ఎరుపు ఉగ్రవాదాన్ని నామరూపాల్లేకుండా చేయాలని ప్రధాని మోదీ ప్రభుత్వం సంకల్పించింది. ఇది త్వరలో సిద్ధించనుంది. నక్సలిజాన్ని రూపుమాపడమే మా పనికాదు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధే మా కర్తవ్యం. నక్సలిజం శకం ముగిసి నూతన అభివృద్ధి శకం త్వరలో ఆరంభమవుతుంది"అని అమిత్ వ్యాఖ్యానించారు.

## 100 ఎకరాల విస్తీర్ణంలో..

# టీటీడీ అతి భారీ ప్రాజెక్ట్

తిరుపతి: దేశంలోనే తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం చేసే దివ్య వృక్షాల ప్రాజెక్టుకు టీటీడీ శ్రీకారం చుట్టింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని చేపట్టనుంది. ప్రాచీన, ఆగమ శాస్త్రాలకు అనుగుణమైన దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్య వృక్షాలను టీటీడీ స్వయంగా పెంచుతుంది. వాటిని పరిరక్షిస్తుంది. ధ్వజస్తంభాలు అవసరమైన ఆలయాలకు వాటిని వినియోగిస్తుంది. ఈ వివరాలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ధ్వజస్తంభం కేవలం నిర్మాణాత్మక అంశం మాత్రమే కాదని, భక్తి, పవిత్రత, దైవ సన్నిధిని ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. ఆగమశాస్త్రాల ప్రకారం ధ్వజస్తంభం నిలువుగా పెరిగిన ఒకే చెట్టుకు చెందిన పవిత్ర వృక్ష కాండంతో తయారు చేయాలి. ఆ వృక్షాన్ని ఆధ్యాత్మిక, జ్యోతిష్య, విధి విధానాలకు అనుగుణంగా ఎంపిక చేసి, సంవత్సరాల తరబడి సంరక్షించి, ఆపై శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం వినియోగిస్తారు. ఆగమ సంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు, ఏగిశా/ ఇండియన్ కినో, టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిలువుగా పెరిగే స్వభావం కలిగి ఉండటం వల్ల ధ్వజస్తంభం అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. పరిపక్వత చెందిన తర్వాత ఆ వృక్షాన్ని శాస్త్రోక్తంగా పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం వంటి అత్యంత పవిత్ర ఆలయాల్లో అలంకరిస్తారు. రాజగోపురం, గర్భగుడి విమానం మధ్య పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఆవిష్కరిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని ప్రకటించే ఈ ధ్వజారోహణం సమస్త లోకాలోన్ని దేవతలను ఆహ్వానించే శుభ సూచకంగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా 60కి పైగా ఆలయాలను నిర్వహిస్తున్న టీటీడీ, భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలను ఆగమ నియమాలకు అనుగుణంగా నిర్మించే బాధ్యతను దృష్టిలో ఉంచుకుని, ఈ దివ్య వృక్షాల ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దివ్య వృక్షాల ప్రాజెక్టు కోసం కేటాయించాలని టీటీడీ బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమలుతో, ధ్వజస్తంభాల కోసం అవసరమైన దివ్య వృక్షాలను స్వయంగా పెంచే తొలి దేవాలయ సంస్థగా టీటీడీ దేశంలో చరిత్ర సృష్టించనుంది. దీని ద్వారా ఆగమ శుద్ధి, ఆధ్యాత్మిక పవిత్రత, పర్యావరణ బాధ్యత, సంస్థాగత స్వావలంబనను తరతరాలకు కొనసాగించగలుగుతామని టీటీడీ స్పష్టం చేసింది.

# 21న బ్లూబర్డ్-6 ప్రయోగం

'బాహుబలి' రాకెట్ ద్వారా అమెరికా ఉపగ్రహాన్ని ప్రయోగించనున్న ఇస్రో

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో కీలకమైన వాణిజ్య ప్రయోగానికి సిద్ధమవుతోంది. అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన బ్లూబర్డ్-6 అనే కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఈనెల 21న ప్రయోగించబోతోంది. ఇస్రో రూపొందించిన బాహుబలి (ఎల్‌వీఎం3-ఎం6) రాకెట్ ద్వారా దీనిని నిర్వహించనుంది. అక్టోబర్ 19వ తేదీనే అమెరికా నుంచి ఈ ఉపగ్రహం షార్‌కు చేరుకుంది. ఈ ప్రయోగాన్ని గత నెలలో నిర్వహించాల్సి ఉండగా.. వాయిదాలు పడుతూ వచ్చింది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. గతంలో పంపిన బ్లూబర్డ్ ఉపగ్రహాల కన్నా.. 10 రెట్ల అధిక డేటా సామర్థ్యంతో పని చేసేలా దీనిని రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఇస్రో వాణిజ్య విభాగ సంస్థ అయిన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షిస్తోంది. అంతరిక్ష రంగంలో భారత్, అమెరికాల మధ్య ఇది రెండో అతిపెద్ద సహకారం. జూలైలో ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని.. ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ నెల 31న పీఎస్‌ఎల్‌వీ సీ62 ప్రయోగాన్ని నిర్వహించేందుకు కూడా ఇస్రో చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. పది రోజుల వ్యవధిలో రెండు ప్రయోగాలు నిర్వహించడం ఇస్రో చరిత్రలో మరో మైలురాయిగా నిలవనుంది.

## 17 మెడికల్ కాలేజీల

# హామీని నిలబెట్టుకోలేదు

లోక్‌సభలో అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీల విషయంలో ప్రజలను, విద్యార్థులను దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు.నాలుగేళ్లలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తామని గొప్పలు చెప్పి, ఒక్కటి కూడా ప్రారంభించలేదని శివనాథ్ ఎండగట్టారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వైద్య రంగం పూర్తిగా పతనమైందని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పీపీపీ మోడల్‌లో కాలేజీలు నిర్మిస్తుంటే, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. పీపీపీ మోడల్‌లో 100 శాతం ప్రభుత్వ నియంత్రణ, 50 శాతం ప్రభుత్వ కోటా సీట్లు ఉంటాయని, వైసీపీ నేతలకు పీపీపీకి ప్రైవేటీకరణకు తేడా కూడా తెలియకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు.

## పంచాయతీ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ ప్రభంజనం : మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ : పంచాయతీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభంజనం స్పష్టంగా కనిపించిందని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్రంలో నలభై శాతం సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుందని వెల్లడించారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండల కేంద్రంలో నూతనంగా విజయ సాధించిన బీఆర్ఎస్ సర్పంచులను సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించారు. వెల్లడించారు. ఓడిపోయిన వారు అధైర్యపడొద్దని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పార్టీ కష్టకాలంలో పోరాడి విజయం సాధించిన వారికి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రమే కనిపిస్తున్నాయని వివరించారు.కాంగ్రెస్ రెండేళ్లలో గ్రామాలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించడం ప్రభుత్వం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా జడ్చర్ల నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ సత్తా చాటిందన్నారు. మొదటి విడతలో అధికార పార్టీ కంటే ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేయాలని నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు పిలుపునిచ్చారు.

# ఏపీ రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు గుడ్ న్యూస్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం నిలిపివేసిన పింఛన్ల పథకాన్ని పునరుద్ధరించాలని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) నిర్ణయించింది. ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా 4,929 మంది పేదలకు నెలకు రూ.5 వేల చొప్పున పింఛను అందనుంది. రాజధాని కోసం భూసమీకరణ జరిగినప్పుడు, భూమి లేక ఉపాధి కోల్పోయిన పేదల కోసం ప్రభుత్వం ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించింది. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడంతో పాటు ఈ పింఛన్లను కూడా రద్దు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో, అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పింఛన్లను పునరుద్ధరించాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. ఈ విషయంపై సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ల కోసం త్వరలోనే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో గానీ, గ్రామసభల ద్వారా గానీ పేదలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంతంలోని వేలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభించనుంది.

# రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం

అమరావతి: రాష్ట్ర, దేశ రాజకీయాల్లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ముద్ర శాశ్వతమైనదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ జీవితంలోని చారిత్రక ఘట్టమైన '1984 ఆగస్టు ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం'పై విక్రమ్ పూల రచించిన 'సజీవ చరిత్ర' పుస్తకం ఆడియో వెర్షన్ ను ఆమె ఆవిష్కరించారు. జయప్రద ఫౌండేషన్, టీడీ జనార్దన్ నేతృత్వంలోని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పురందేశ్వరి మాట్లాడుతూ, 1984 నాటి పరిరక్షణోద్యమం కేవలం ఎన్టీఆర్ జీవితంలోనే కాక, దేశ రాజకీయాల్లోనూ ఒక కీలక మలుపు అని అభివర్ణించారు. ఆనాడు పార్టీ ఫిరాయింపులు, ప్రభుత్వాలను కూల్చే అనైతిక చర్యలు సర్వసాధారణంగా ఉండేవని, కానీ ఎన్టీఆర్ చేసిన పోరాటం వల్లే దేశంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం (1985 నాటి 52వ రాజ్యాంగ సవరణ) అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు.

# తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

హైదరాబాద్: అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట, ఘనపూర్ మండలాల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన 26 మంది నూతన సర్పంచులు ఈరోజు హరీశ్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్ రావు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని అన్నారు. నామినేషన్ల దశ నుంచే బీఆర్ఎస్ మద్దతుదారు అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించినప్పటికీ తమ కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని, ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. పైగా కేసీఆర్ ఇస్తున్న పథకాలకు కోతలు పెట్టారని, ఈ మోసాన్ని ప్రజలందరూ గమనించారని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. ముఖ్యంగా గిరిజన తండాల్లో మన అభ్యర్థులు, గిరిజన బిడ్డలు సర్పంచులుగా గెలవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారని అన్నారు. ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ బీఆర్ఎస్ మద్దతుదారులు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి సాధించుకుందామని అన్నారు.

# అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు.. ఇద్దరి మృతి

అమెరికా: అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. రోడ్ ఐలాండ్ రాష్ట్రంలోని ప్రఖ్యాత బ్రౌన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో శనివారం జరిగిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. యూనివర్సిటీలో ఫైనల్ పరీక్షలు జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నిందితుడి కోసం పోలీసులు క్యాంపస్ వ్యాప్తంగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రొవిడెన్స్ మేయర్ బ్రెట్ స్మైలీ ఈ ఘటనను ధ్రువీకరించారు. నల్లటి దుస్తులు ధరించిన ఓ వ్యక్తి ఈ కాల్పులకు పాల్పడి, ఇంజినీరింగ్ భవనం నుంచి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అధికారులు సురక్షితమని ప్రకటించే వరకు బయటకు రావద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఘటన జరిగిన వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు యూనివర్సిటీ అధికారులు తొలుత ప్రకటించినా, ఆ తర్వాత ఆ సమాచారాన్ని సరిదిద్దారు. నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందని స్పష్టం చేశారు. తొలుత అదుపులోకి తీసుకున్న వ్యక్తికి ఈ ఘటనతో సంబంధం లేదని తేలినట్లు మేయర్ స్మైలీ పేర్కొన్నారు. ఈ దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఘటన గురించి అధికారులు తనకు వివరించారని, బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా విచారం వ్యక్తం చేస్తూ, దర్యాప్తులో ఎఫ్‌బీఐ సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం క్యాంపస్‌ను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు: డీకే శివకుమార్

కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి కలకలం రేపింది. తన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ఇక్బాల్ హుస్సేన్ మాటలను ఎవరూ నమ్మవద్దని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, జనవరి 6న డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. "6, 9 తేదీలు డీకేకు అదృష్ట సంఖ్యలు. ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్‌పై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తోంది. పార్టీ నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉంటాం" అని ఆయన పేర్కొన్నారు. ఇక్బాల్ వ్యాఖ్యలకు మరో ఎమ్మెల్యే శివగంగ బసవరాజ్ కూడా మద్దతు పలికారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు విషయంలో పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నాయకత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నేతలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. కాగా, తన బలాన్ని ప్రదర్శించేందుకు విందు సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా డీకే శివకుమార్ కొట్టిపారేశారు. తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని, పార్టీలో ముఖ్యమంత్రితో సహా 140 మంది ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్ అని ఆయన స్పష్టం చేశారు.

# ఏఐని దుర్వినియోగం చేయడం మంచిది కాదు

హైదరాబాద్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆశించిన మేరకు రాకపోయినప్పటికీ దేశంలో ప్రతిపక్ష పార్టీల ఐక్యతకు ఎలాంటి భంగం వాటిల్లలేదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఇండియా కూటమి కొనసాగుతుందని, కూటమి పక్షాన అన్ని పార్టీలను కలుపుకొని వెళ్లే ప్రయత్నం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విజన్ ఇండియా చర్చాగోష్టిలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ఆయన శనివారం తాజ్‌కృష్ణ హోటల్‌లో విలేకరులతో మాట్లాడుతూ, బీజేపీ దేశంలో విభజన రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో పాగా వేయాలన్న ఏకైక ఆకాంక్షతో ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్)ను ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. యూపీలో ఉన్న 25 కోట్ల ఓట్లలో మూడు కోట్లను తొలగించాలని చూస్తోందని, ఆ పార్టీ ఎక్కువగా ఓడిపోయే స్థానాల్లోనే ఈ ఓటర్ల తొలగింపు జరుగుతోందని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనని కంపెనీకి ఓటర్ల తొలగింపు కోసం ఉద్దేశించిన మ్యాపింగ్ యాప్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారని విమర్శించారు. బూత్‌స్థాయి అధికారులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదని, వారి చేతిలో సాంకేతికత కూడా లేదని చెప్పారు. ఎన్నికల కమిషన్ కూడా తన బాధ్యతలను సరిగా నిర్వర్తించడం లేదని, ఈసీ అంటే ఓట్లు తొలగించడం కాదని, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించడమని అన్నారు. ఓటరు కార్డులు నకిలీవి తయారు చేయడానికి వీల్లేకుండా పటిష్ఠ కార్డులు అమల్లోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణలో ఉన్న పార్టీల్లో బీఆర్ఎస్ తమకు పాత మిత్రుడని చెప్పారు. అంతకుముందు విజన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ సమ్మిట్ (చర్చాగోష్టి)లో అఖిలేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాజీవనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. అందరికీ మంచి చేసేదే నిజమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని చెప్పారు. ఏఐని దుర్వినియోగం చేయడం మంచిది కాదని, అది సమాజంపై దుష్ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. సైబర్ నేరాలు, పాస్‌వర్డ్‌ల చోరీ తదితర అక్రమాలన్నీ ఏఐతోనే సాధ్యమవుతాయని, ఈ ఏఐని సమగ్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అఖిలేశ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటయినా ఆశ్చర్యం లేదని అఖిలేశ్ అభిప్రాయపడ్డారు. ఏఐని ఉపయోగించి వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# బెంగాల్‌లో టీఎంసీ-బీజేపీ మధ్య రాజకీయ దుమారం

హైదరాబాద్: ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి కోల్‌కతా పర్యటన తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఇది ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీ మధ్య పెద్ద రాజకీయ దుమారానికి కారణమైంది. సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుల వైఫల్యం కారణంగా మెస్సి కేవలం 10 నిమిషాల్లోనే వేదిక వీడారు. దీంతో టికెట్ల కోసం వేల రూపాయలు ఖర్చు చేసిన అభిమానులు ఆగ్రహంతో స్టేడియంలో విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇది బెంగాల్ క్రీడా సంస్కృతికి అవమానమని, మమతా బెనర్జీ ప్రభుత్వం మొసలి కన్నీళ్లు కారుస్తోందని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ విమర్శించారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్, మరో మంత్రి సుజిత్ బోస్‌లను వెంటనే పదవి నుంచి తొలగించాలని, ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని ప్రతిపక్ష నేత సువేందు అధికారి డిమాండ్ చేశారు. టికెట్ల కుంభకోణం జరిగిందని, సామాన్య అభిమానులు నష్టపోయారని బీజేపీ ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ ఖండించింది. ఈ కార్యక్రమాన్ని ఓ ప్రైవేట్ ఏజెన్సీ నిర్వహించిందని, ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. స్టేడియంలో 'జై శ్రీరామ్' నినాదాలు, కాషాయ జెండాలు కనిపించాయని, ఇది ముందస్తు ప్రణాళికతో జరిగిన కుట్ర కావచ్చని టీఎంసీ నేతలు ఆరోపించారు. ఈ గందరగోళానికి సంబంధించి ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను పోలీసులు అరెస్ట్ చేశారు. కోల్‌కతా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్న మెస్సి, హైదరాబాద్ చేరుకున్నారు.

## కుళాయి పైప్ లైన్ లీకేజీలపై శంఖవరంలో స్పెషల్ డ్రైవ్



**శంఖవరం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలో పలు వీధుల్లో గల కుళాయి పైపులైను మరమ్మత్తులతో లీకేజీలు ఏర్పడి, తాగునీరు వృధాగా పోతుంది. దీంతో పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు సచివాలయాల సిబ్బందితో కలిసి గ్రామంలోని వీధుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పైప్ లైన్ లీకేజీలను గుర్తించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో తాగునీటి ఇక్కట్లను తీర్చేందుకు, రాబోయే వేసవికాలంలో దృష్టిలో ఉంచుకుని ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు స్పెషల్ డ్రైవ్ తో లీకేజీలను గుర్తించామని, వీటిని త్వరితగతిన మరమ్మతులు చేపట్టి పైపులైన్ లీకేజీలను అరికడతామన్నారు. గ్రామంలో పరిశుభ్రత, డ్రైనేజీల శుభ్రత, తాగునీటికి అవసరాలు తీర్చేందుకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యేందుకు ప్రతి ఒక్కరూ పన్నులు విధిగా కట్టి సహకరించాలన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ వర్ధంతి దినం





**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మన తెలుగు రాష్ట్ర సాధకుడు, త్యాగమూర్తి ,స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కమిషనరేట్ శాఖ వారు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ శ్రీ కె రంగముని గారి పర్యవేక్షణలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు శ్రీ కీలాల రంగముని మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం వర్ధిల్లాలని, తెలుగు వారంతా ఏకం కావడానికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని పొగిడారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి రవి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రత్యేకగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా ఏకమై మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రపంచంలోనే మన ప్రత్యేకత చాటి చెప్పేలా ముందుకు నడవాలని తెలిపారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ తెలుగుజాతి మనది నిండుగా వెలుగు జాతి మనది అని మన భాష, సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటిలో సాధించడానికి అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతిక్షణం తపించారని, ఈరోజు మనమంతా ఏకమై ఒకే చోట కలిసి జీవించడానికి వారి త్యాగమే ప్రధాన కారణమని తెలిపారు. హిందీ ఆధ్యాపకులు శ్రీ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ ఆయన బిగించిన పిడికిలి మన జాతి గౌరవానికి చిహ్నమని తెలుగు వారంతా తలెత్తుకుని తిరగడానికి అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని చెప్పారు. అధ్యాపక బృందం విద్యార్థి విద్యార్థులు అందరూ హాజరై ఎంతో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## నందికొట్కూరులో డ్రోన్ కెమెరాతో నిఘా చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అడ్డుకట్ట..





**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నందికొట్కూరు శివారు ప్రాంతాల్లో పోలీస్ శాఖ డ్రోన్ కెమెరా ద్వారా నిఘా నిర్వహించింది. ఈ సందర్భంగా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ డ్రోన్ పర్యవేక్షణ చేపట్టినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## జాతీయస్థాయి పల్స్ పోలియో ఈనెల 21వ జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జాతీయస్థాయి పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో విడుదల చేశారు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 21వ తేదీన అన్ని ప్రాంతాలలో పల్స్ పోలియో చుక్కల మందు వేయాలన్నారు 22,23వ తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కల మందు వేయాలన్నారుఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయాలని పలు సూచనలు చేశారు రోగులకు అన్ని విధాలుగా వైద్య సేవలు పరిపూర్ణంగా అందించిన 17 వైద్యశాలలకు జిల్లా కలెక్టర్ అవార్డులను ప్రదానం చేశారు. సంబంధిత వైద్యాధికారులకు అవార్డులను అందజేశారుఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## పోలవరం నిర్వాసిత కాలనీలో కూటమి జెండా ఎగరేసిన దాసరి తమ్మన్న దొర



**గోకవరం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీ అయిన క్రిష్ణుని పాలెంలో కూటమి నాయకత్వంలో కూటమి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి తమ్మన్న దొర కూటమి జెండాను ఆవిష్కరించారు. కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం కాలనీలో పండుగ వాతావరణాన్ని తలపించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాలనీలో చేపట్టిన మొట్టమొదటి రాజకీయ కార్యక్రమం కావడంతో నాయకులు, కార్యకర్తలు అపార ఆనందం వ్యక్తం చేశారు. కూటమి పాలనతో పోలవరం నిర్వాసితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని నాయకులు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు బాపన్న దొర, జనసేన నాయకుడు నాగోబు దుర్గా బాబు, ఆర్ అండ్ ఆర్ కాలనీ టీడీపీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సిద్ధ సత్యన్నారాయణ, టీడీపీ నాయకులు కరిబండి విష్ణుమూర్తి, జనసేన నాయకుడు వీరవల్లి పోసిబాబు, టీడీపీ గ్రామ ఉపాధ్యక్షులు కరిబండి అయ్యప్ప, కరిబండి ఆదినారాయణ, నాగేశ్వరరావు, బాలయ్యతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి జెండా ఆవిష్కరణతో క్రిష్ణుని పాలెం కాలనీలో కొత్త ఉత్సాహం నెలకొనగా, రానున్న రోజుల్లో కాలనీ అభివృద్ధికి కూటమి కట్టుబడి పనిచేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# పేదల వైద్యానికి కంబాల చేయూత

# యువకుడి చికిత్సకు లక్ష రూపాయల సహాయం ప్రకటన









**గోకవరం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు మానవతా సహాయాన్ని అందించారు. గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి, వారి వైద్య అవసరాలను తెలుసుకుని తక్షణ ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు మెరుగైన చికిత్సకు అవసరమైన సహాయాన్ని ప్రకటించారు. నరస్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. గతంలో ఇప్పటికే రూ.10 వేల ఆర్థిక సహాయం అందించిన కంబాల, ప్రస్తుతం యువకుడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్నారు. ఈ విషయం గ్రామస్తులు రాయపాటి సత్యనారాయణ, పోసిరామ్, యువత ద్వారా తెలియడంతో స్పందించిన కంబాల శ్రీనివాసరావు యువకుడి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా మరో రూ.10 వేల నగదు అందజేయడంతో పాటు, మెరుగైన వైద్య సేవల కోసం మొత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అలాగే గ్రామానికి చెందిన గుత్తుల దుర్గారావు షుగర్ వ్యాధి తీవ్రత కారణంగా కాలును కోల్పోయిన విషయం తెలుసుకుని, ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. మరో ఘటనలో బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన చెప్పాడ శ్రీనివాసరావు అనే యువకుడిని పరామర్శించి రూ.10 వేల సహాయం చేశారు. ఇక అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన గుత్తుల పాపారావు కుటుంబాన్ని కూడా కంబాల శ్రీనివాసరావు పరామర్శించి, ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. పేదల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ అవసరమైన వేళల్లో సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓజుబంధ నల్లరాయి క్వారీలపై ఆదివాసుల

# ఆగ్రహం తక్షణమే మూసివేయాలని డిమాండ్





**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గంగవరం మండలం ఓజుబంధ గ్రామంలో నల్లరాయి క్వారీల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఉప సర్పంచ్ కుంజం లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ఆవేదనను ఏకగ్రీవంగా వ్యక్తం చేశారు. ఓజుబంధ గ్రామ పరిధిలో కొనసాగుతున్న నల్లరాయి క్వారీల వల్ల గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. విచ్చలవిడిగా జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్ కారణంగా నివాస గృహాలు దెబ్బతింటున్నాయని, టెలివిజన్లు వంటి గృహోపకరణాలు పగిలిపోతున్నాయని వాపోయారు. బ్లాస్టింగ్ అనంతరం క్రషర్ స్టోన్ మిల్లుల నుంచి వెలువడే దుమ్ము ధూళి వల్ల శ్వాసకోశ వ్యాధులు సహా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికే మూడు క్వారీలు నిర్వహణలో ఉండగా, మరో కొత్త క్వారీ ప్రారంభానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, గ్రామసభల ద్వారా ఏకగ్రీవంగా వ్యతిరేకించినప్పటికీ మైనింగ్ నిర్వాహకులు మొండిగా ముందుకు సాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల నిర్వహణలో ఉన్న మూడు క్వారీలను తక్షణమే మూసివేయాలని, కొత్త క్వారీకి అనుమతులు ఇవ్వవద్దని సంఘం ద్వారా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, సంఘం మైనింగ్‌కు పూర్తిగా వ్యతిరేకం కాదని, అయితే ప్రజలకు హాని కలిగించే విధంగా, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా సాగుతున్న క్వారీలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో మైనింగ్ లీజులు ఎలా మంజూరు చేస్తున్నారని ప్రభుత్వాన్ని, మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులను ప్రశ్నించారు. తప్పుడు మార్గాల్లో లీజులు పొంది ప్రజా ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించేలా క్వారీలు నిర్వహిస్తుంటే, వాటికి మైనింగ్ శాఖ అండగా నిలుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న అనేక క్వారీలు కొనసాగుతున్నాయని, స్థానిక అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని కుంజ శ్రీను విమర్శించారు. ప్రజలు వ్యతిరేకించినా, కొంతమందిని మభ్యపెట్టి మైనింగ్ మాఫియా అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. ఇక నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ అడవులు, పర్యావరణం, జీవజాతులను నాశనం చేస్తున్న మైనింగ్ మాఫియాలను ఏజెన్సీ ప్రాంతాల నుంచి తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసులంతా ఐక్యంగా నిలబడితేనే తమ హక్కుల కోసం బలమైన పోరాటం చేయగలమని పేర్కొన్నారు. మైనింగ్ నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నా భయపడవద్దని, ఆదివాసి సంక్షేమ పరిషత్ అటువంటి ఒత్తిళ్లకు లోబడదని ఆయన ధైర్యం చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్రమ క్వారీల నిర్వహణకు కారణమైన మైనింగ్ శాఖ అధికారులపై, ముఖ్యంగా అసిస్టెంట్ డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు హాని కలిగించే ఓజుబంధ నల్లరాయి క్వారీలపై ప్రభుత్వం తక్షణమే ఉక్కుపాదం మోపకపోతే, ప్రజా ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, చోడి ఏడుకొండలరావు, కంగాల అబ్బాయి దొర, గ్రామ పెద్దలు చేదం పోతురాజు, రాధాకృష్ణ దొర, సంకూరు దొర, దొరబాబు దొర, బాపనమ్మ, కాంతమ్మ, పార్వతి, ఉదయ్ కుమార్ తదితర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1990-91 ఎస్.ఎస్.సి పూర్వవిద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం



**యానం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మధురమైనది మరపురానిది స్నేహబంధం,సృష్టిలో అన్నింటినీ మించి అందరిని అలరించే బంధం స్నేహబంధం, మనుషులు వీడి 35 ఏండ్లు గడిచింది, మనసులు అప్పుడప్పుడు కలుసుకున్నా కానీ మనుషులు కలవాలని కలపాలని కోరిన స్నేహితుల కొలువు ఈ ఆత్మీయ సమ్మేళనం.... ఎన్నెన్నోజ్ఞాపకాలు ఎన్నెన్నో సంతోషాలు ఎన్నెన్నో సరదాలు చేసిన చిలిపిపనులు, కలబడిన కలహాలు, వాదనలు తగాదాలు స్నేహంలో షరా మాములే కలసిన హృదయాలతో ఆత్మీయ కలయికలు కలకాలం మరచిపోని ఎన్నెన్నో తీపిగుర్తులు, ఎదనిండా పరచాలని అప్యాయతలు పంచాలని అభిమానాలు చాటాలని ఏర్పరచుకున్న అభినివేశమే ఈ- పూర్వ విద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం.. 1990-91 యానం కె. ఎన్.జి.జి హైస్కూల్ లో 10 తరగతి చదివిన చిన్ననాటి స్నేహితురాళ్లు ఒకేచోట చదువుకున్నారు.10 వ తరగతి పూర్తిఅయ్యాక ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.ఆదివారం యానం కె.ఎన్.జి.జి హై నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థినిలు పాల్గొని ఆత్మీయపలకరింపులు- ఆలింగనాల నడుమ అలనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ విద్యార్థినిలు అందరూ ఒకచోట చేరడంతో సందడి నెలకొంది... విద్యార్థినిలకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనాల వీరభద్రరావు, అద్దంకి బాలత్రిపుర సుందరీ దేవి,అద్దంకి నాని, విటల్ రావు, సుబ్బలక్ష్మి,లోకమాంబ, సత్య,తదితర ఉపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మంగ వరలక్ష్మి,కవిత,సునీత నజరీన్,ప్రసన్న గౌసియా,వెంకటేశ్వరి, విజయలక్ష్మి, సురేఖ, సత్యసుధా, కృష్ణవేణి, ఫరీదా,మహబున్నీశా, హేమలత,మహాలక్ష్మి, లక్ష్మీకాంతం, ఉమామహేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రికెటర్అరుణ కుమారిని ప్రోత్సహించిన పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు

కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినేనర్ బాకూరు పాండురాజు





**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రపంచ క్రికెట్ క్రీడాకారునిగా అరుణ్ కుమారి గెలుపొంది యువతకు ఆదర్శంగా రోల్ మోడల్ గా నిలిచిందని కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పాండురాజు మాట్లాడుతూ క్రీడాకారులకు ఇచ్చిన మాట ప్రకారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు కేటాయించి గిరిజన ప్రాంత ముద్దుబిడ్డ అరుణ కుమారుని ప్రోత్సహించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ ఆదర్శని పూర్తిగా తీసుకొని మరికొందరు ప్రోత్సహించే అవకాశాలు ఉన్నాయని మహాసభావం వ్యక్తం చేశారు. ప్రపంచ క్రికెట్లో తన సత్తా చాటడంతో గిరిజన ప్రాంత పేరు ప్రఖ్యాతులను ప్రపంచ స్థాయిలో నిలిపిన అరుణ కుమారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు బాపూరు పాండురాజు అన్నారు

## ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి



**యానం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ. ఎస్,ఎస్పీ-వరదరాజన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖ సుందరం, ఎస్సై-పునీత్ రాజ్, హంసాని రామలక్ష్మణుడు,కొల్లు ప్రసాద్,మట్టపర్తి శ్రీను, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామలక్ష్మణుడు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్య సమరయోధుడు-విప్లవకారుడు-ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు వదిలిన త్యాగశీలి, 1946 నుండి 1948 వరకూ దళితులకు మద్దతు తెలుపుతూ 3 సార్లు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన మహెన్నత వ్యక్తి,1952 డిసెంబరు 15 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి- అమరజీవి యైన మహాపురుషుడని ఆంధ్రులకు ప్రాత: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన మహాత్మా గాంధీ బోధించిన సత్యము- అహింస- హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయులు మరియు ఆంధ్రప్రదేశ్ అవరతణకు మూలపురుషుడు, ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కోసం 56 రోజుల నిరాహారదీక్ష చేసి తనతుది శ్వాసను విడిచారని ఈ సందర్భంగా రామలక్ష్మణుడు తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం కోటి సంతకాల వినతి పత్రాలు

వైసీపీ ర్యాలీతో దద్దరిల్లిన బాపట్ల







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు నియోజకవర్గ సమన్వయకర్తలు బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున,బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈ ఊరి గణేష్ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికోటి అశోక్ బాబు, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదే మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ సారధ్యంలో దువ్వోత్తిన బాపట్ల లో కనీ విని ఎరుగని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డిని ప్రేమించే ప్రజానీకం పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే ప్రజలు రోడ్డు మీదకు వచ్చి వారి నిరసనను తెలియపరిచారు. బాపట్ల డీఎం పల్లి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి చిల్ రోడ్డు సెంటర్ వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తణుకులో కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి కాపుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ చల్లా





**ఆలమూరు, డిసెంబర్ 15(అఖండ భూమి న్యూస్):** కెపిఆర్ ఎస్ మరియు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కాపుల ఆత్మీయ సమ్మేళనం, ఆత్మీయ కలయిక తణుకులో ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా గల కాపు, తెలగా, బలిజ, ఒంటరి కులాలకు చెందిన గౌరవ కుల సంఘాల ప్రతినిధులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్లు, విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ రంగాలలోని ప్రముఖులు, మేధావులు, డాక్టర్స్, లాయర్స్, పారిశ్రామిక వేత్తలు వ్యాపారవేత్తలు, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ డిపార్టుమెంటులలో పనిచేయుచున్న, పదవీవిరమణ చేసిన ప్రముఖ ఉద్యోగులు,తదితర కాపు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సమావేశానికి ముందుగా స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ కాపు రిజర్వేషన్ పోరాటసమితి – కాపు రాజ్యాధికార పోరాటసమితి ఏకైక డిమాండ్: అటు బి.సి.లకు గానీ, ఇటు ఓ.సి.లకు గాని ఇబ్బంది లేకుండా కాపు, తెలగా, బలిజ, ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపదికగా మేమెంతో మాకంతబీ ఎవరెంతో వారికంత అనే సూత్రాల ప్రకారం విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టులు, నామినేటెడ్ వర్క్ లో 12% ప్రత్యేక రిజర్వేషన్లను మహారాష్ట్రలో మరాఠాలకు అమలు చేస్తున్న మాదిరిగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్,రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు ఆకుల రామకృష్ణ, కాపు ఉద్యమనేత, అమలాపురం పురపాలక మాజీ మున్సిపల్ చైర్మన్,హెటల్ విష్ణు శ్రీ అధినేత నల్లా విష్ణు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,గుంటూరు మార్కండేయ,చందు జనార్దన్,విజయవాడ అడపా నాగేంద్ర,సాంబశివరావు, ప్రసాద్, ఆరేటి ప్రభాస్, వేమన శ్రీను, ముత్యాల శ్రీరామ్,వడ్డీ మల్లిఖార్జున రావు, రామిరెడ్డి మురళీ, తుమ్మలపల్లి రమేష్,రాకుర్తి వెంకటేశ్వరరావు, పేరూరి వెంకటేశ్వరరావు, బివిబిఎన్ మూర్తి,ఎలుగుబంటి సాయిబాబు,ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు,గంటా వీర్రాజు,సామంతుల నాని,వాసంశెట్టి సాయిబాబా,ఎరుకొండ గణేష్,తిరణం ఉమ,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండ గిరిజన రైతులకు డి పట్టాల మంజూరుకు అడుగులు

**రంపచోడవరం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం వేములకొండ గ్రామానికి చెందిన గిరిజన రైతులకు భూహక్కుల కల్పన దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామానికి చెందిన 112 మంది గిరిజన రైతులు సుమారు 356 ఎకరాల బంజరు భూమిని గత నాలుగు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై "అలర్ట్" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతుల తరఫున రంపచోడవరం సబ్ కలెక్టర్‌కు ప్రజా ఫిర్యాదుల సమావేశం (గ్రీవెన్స్)లో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సబ్ కలెక్టర్ తక్షణమే స్పందించి, వేములకొండ గ్రామంలో భూసర్వేలు నిర్వహించాలని రంపచోడవరం తాసిల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు సంబంధితులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక అర్హులైన గిరిజన రైతులందరినీ గుర్తించి డి%-%పట్టాలు మంజూరు చేసే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే గిరిజన రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై కూడా




వినతిపత్రంలో ప్రస్తావించామని నిర్వాహకులు పేర్కొన్నారు. పునరావాసం (ఆర్ అండ్ ఆర్), మౌలిక సదుపాయాల లోపాలు, జీవనోపాధి సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని అధికారులు భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ పీఓ బి. స్మరణ్ రాజ్ స్పందిస్తూ, త్వరలోనే అన్ని మండల కేంద్రాల్లో జీడిపిక్కల మినీ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీని ద్వారా



గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, తెల్లం వీరాస్వామి దొర పాల్గొన్నారు. అలాగే "అలర్ట్" సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఏ.వి. సత్యనారాయణ, లైవ్లీహుడ్ కోఆర్డినేటర్ జి. చిన్నారావు, మండల ఆర్గనైజర్ ఎం. ప్రమీల రాణి, వేములకొండ గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులకిచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్ : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీమ సమావేశం (మెగా పీటీఎం) సాక్షిగా విద్యార్థులకిచ్చిన మాటను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారని, కేవలం పదిరోజుల్లో రూ.25 లక్షల సొంత నిధులతో 25 కంప్యూటర్లు, రివాల్వింగ్ ఛైర్స్, పుస్తకాలు, వాటిని పెట్టుకోవడానికి రాక్ లు అందించి విద్యార్థులకు ప్రతి పూటా ఆనందాన్ని అందించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక శారదా జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన కంప్యూటర్లు, ఛైర్స్, పుస్తకాల్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.వీ.కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి అందజేశారు.

### ఐఏఎస్ లు కృష్ణతేజ, కృతికా శుక్లాలను ఆదర్శంగా తీసుకోండి..

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదగాలనే లక్ష్యంతో చదవాలని, అబ్దుల్ కలాం, అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తులతో పాటు, ఐఏఎస్ కృష్ణతేజ, కలెక్టర్ కృతికా శుక్లా వంటివారిని ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అమ్మానాన్న ఆస్తులు లేకపోయినా, సరిగా తిండి తినకున్నా మీ



చదువులకోసం తపన పడుతుంటారనే నిజాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు.

### పవన్ కల్యాణ్ గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే.

మాట ఇస్తే నిలుపుకునే నాయకుడిగా పవన్ కల్యాణ్ పేరు పొందారని, ఆయన గొప్పతనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. మొన్నటికి మొన్న అంధ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామానికి సరైన రోడ్డులేదని చెప్పిన వెంటనే పవన్ కల్యాణ్ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. విద్యార్థులు అడిగినవి వెంటనే అందిస్తేనే వారి విద్యాభ్యాసం బాగుంటుందనే గొప్ప ఆలోచనతో పవన్ కల్యాణ్ 10 రోజుల్లోనే చెప్పిన విధంగా అన్నీ అందజేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ నేర్పేందుకు త్వరలోనే ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు. తదుపరి కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ, "విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా చూపిన చొరవ ఆదర్శనీయం. విద్యారంగ అభివృద్ధి అంటే కేవలం మౌలిక వసతులు కాదు ౹ విద్యార్థుల





భవిష్యత్ నిర్మాణానికి అవకాశాలు కల్పించడమే ప్రధాన దార్శనికత," అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్,మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీహరిబాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్ తేజ, ఎంఈవో, స్కూల్ ప్రధానోపాధ్యాలు రత్నా జ్యోతి, చైర్మన్ పిల్లి ధనలక్ష్మి, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 100రోజుల ప్రణాళిక అమలు తప్పనిసరి

మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకట భాస్కర్





**పుల్లల చెరువు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని మరి మర్రివేముల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల విద్యాశాఖ అధికారి %వీ% వెంకట భాస్కర్ సోమవారం నాడు 10వ తరగతి విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ భాగంగా స్టడీ అవర్స్ ను తనిఖీ చేశారు. 10 వ తరగతి విద్యార్థులకు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకొని పదో తరగతి నందు మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా తరగతులు నిర్వహించాలనీ 6/12/25 నుంచి 15/3/26 వరకు తరగతులు నిర్వహించాల్సి వుంటుందన్నారు.యంఇఓ భాస్కర్ ప్రాథమిక పాఠశాలలో 75 రోజుల ఎఫ్ ల్ ఎన్ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా చూడాలనీ 8/12/25 నుండి 2026 మార్చి చివర వరకూ ఈ కార్యక్రమం వుంటుందనీ , ప్రతీ పాఠశాలలో సంబంధించిన రికార్డు నమోదు చేసుకోవాలనీ ఉపాధ్యాయులు డైరీలు వ్రాయాలనీ విద్యార్థులలో స్థాయి పెంచాలనీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి %వీ% వెంకట భాస్కర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట, కేవలం పది రోజులు తిరగకుండానే నెరవేరింది..

మండలనేని చరణ్ తేజ




**చిలకలూరిపేట డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ , ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నెరవేరుస్తూ శారదా హై స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్లు, లైబ్రరీ పుస్తకాలను అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శారదా హై స్కూల్ నందు మీడియాతో మాట్లాడుతూ"పేరెంట్స్ డే మీటింగ్ రోజున, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన కంప్యూటర్లు మరియు లైబ్రరీ పుస్తకాలను తన సొంత డబ్బులతో ఇప్పిస్తానని ఆ రోజు కళ్యాణ్ హామీ ఇచ్చారు," అని చరణ్ తేజ తెలిపారు.పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట, కేవలం పది రోజులు తిరగకుండానే నెరవేరిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , పంచాయితీ రాజ్ శాఖా కమిషనర్ కృష్ణ తేజ ఐఏఎస్, కలెక్టర్ కృతిక శుక్ల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందకరమని చరణ్ తేజ ఈ సందర్భంగా తెలిపారు.

# ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించిన మహా పురుషులు అమరజీవి పొట్టి శ్రీరాములు.... రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు... హాజరైన కొత్తకొండ బాబు, అత్తులూరి నాగబాబు






**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ముఖ్య అతిథులుగా హాజరై పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం పాటుపడిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి మనం ఏర్పాటు చేసి 58 అడుగుల కాంస్య విగ్రహం కూడా రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వాసవి మాత ఆత్మార్పణ దినాన్ని అధికారిక కార్యక్రమంగా ప్రకటించిన వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.వాసవి డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, బోండా వీర సత్య, బోండా నూకబాబు, కొత్త శ్రీరామకృష్ణ, కంచర్ల శ్రీను, చిత్రపు బాబు, వి నాగసత్య, బి జగన్ (బంక్), ఎస్ వెంకన్న బాబు, ఎం రామానుజ, పొట్టి రాజేష్, నిట్టల శ్రీనివాస్, ఉదయగిరి తాతబాబు తదితరులు పాల్గొన్నారు

# జీను మణిబాబు పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన శ్రీ ప్రజ్ఞ స్కూల్ అధినేతలు బండారు నాగబాబు శ్వేతా దంపతులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సోమవారం జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ కు ఈ వారం డిసెంబర్ 16వ తేదీన పుట్టినరోజు జరుపుకుంటున్న జగ్గంపేట టీడీపీ మండల అధ్యక్షులు , జేవిఆర్ గ్రూప్స్ అధినేత జీను మణిబాబు కి అడ్వాన్స్ జన్మ దిన శుభాకాంక్షలతో జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు, డైరెక్టర్ శ్రీమతి శ్వేత దంపతుల ఆర్థిక సహాయంతో ఈ వారం అన్న క్యాంటీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీలా మహేష్ మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈవారం జీను మణి బాబు గారి పుట్టినరోజు సందర్భంగా శ్రీ ప్రజ్ఞ స్కూల్ అధినేతలు నాగబాబు శ్వేతా దంపతులు అన్నా క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, పీల మహేష్, రాయి సాయి, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, నలమాటి ఆనంద్, కోడూరి రమేష్ , చేలికాని హరిగోపాల్, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి గీత అధ్యయనం పోటీలలో చెముడులంక నేతాజీ స్కూల్ విద్యార్థిని ప్రతిభ.



**ఆలమూరు,డిసెంబర్ 15(అఖండ భూమి న్యూస్):** అమలాపురంలో జిల్లా స్థాయిలో భగవద్గీత అధ్యాయం పై జరిగిన వ్యాచరచన పోటీలలో మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ల్లో యూకేజి చదువుచున్న విద్యార్థిని సిహెచ్.మనస్విని అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించి బహుమతి గెలుచుకుందని స్కూల్ కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలలో జిల్లా స్థాయిలో సుమారు 30 స్కూల్స్ నుంచి విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలకు హాజరయ్యారన్నారు. విజేతలను నిర్వాహక సంస్థ ప్రముఖులు,తదితరులు అభినందించి, బహుమతులను అందజేసినట్లు తెలిపారు.అత్యంత ప్రతిభ కనబరిచిన సిహెచ్.మనస్విని ఈ నెల 25 న విజయవాడ లో జరిగే స్టేట్ లెవెల్ కాంపిటీషన్ కి వెళుతున్నదని కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాస్ తెలిపారు.

# టిడ్కో గృహ సముదాయాలలో అవగాహన సదస్సు ఏర్పాట్లు పరిశీలన...



**చిలకలూరిపేట డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** టిడ్కో గృహాల్లో లబ్ధిదారులు నివాసముండేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ రఫాని తెలిపారు. ఈ నెల 16 వ తేదీ చిలకలూరిపేట టిడ్కో గృహాల లబ్ధిదారులతో జరిగే అవగాహన సమావేశానికి సంబంధించి వేదిక స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ రఫాని,జనసేన నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్, కమిషనర్ శ్రీహరిబాబు, మున్సిపల్ డి.ఈ.అబ్దుల్ రహీం తో కలిసి పరిశీలించారు .లబ్ధిదారుల సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ రఫాని తెలిపారు. గృహాలు మంజూరై పట్టణంలోనే నివాసం ఉంటున్న లబ్ధిదారులు ఈ సమావేశానికి తప్పక హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఏ ఈ లు తదితరులు ఉన్నారు

## ఘనంగా దేవర్ష్ హాస్పిటల్ 9వ వార్షికోత్సవ వేడుకలు

### 9వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య సేవలు

### రోగులకు పలు సేవా కార్యక్రమాలు





**ప్రత్తిపాడు, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడులో దేవర్ష్ హాస్పిటల్ 9 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం హాస్పిటల్ అధినేతలు డాక్టర్ అంజి నాయక్,డాక్టర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంగా ఏర్పాటు చేసిన దేవర్ష్ హాస్పిటల్ 9 ఏళ్ల వైద్య సేవల "విజయ" యాత్ర కొనసాగింది.వార్షికోత్సవ సందర్భంగా డాక్టర్ విజయ,అంజి నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు అలాగే అన్ని రకాల వైద్య పరీక్షలకు రాయితీ కల్పించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేతలు డాక్టర్ అంజి నాయక్,డాక్టర్ విజయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో తొమ్మిదేళ్ల క్రితం స్థాపించిన దేవర్ష్ హాస్పిటల్ నేటితో 9 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు.ఆరోగ్య సంరక్షణలో సాధ్యమయ్యే విధంగా ప్రజలకు సేవలు అందించడం,గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించడం లక్ష్యంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.అలాగే తమ హాస్పిటల్ సేవలు ద్వారా ప్రతి కుటుంబంలో ఆరోగ్యం,ఆనందం,భవిష్యత్తును చూడడం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్నివేళలా అత్యవసర వైద్యంతో సహా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.అనంతరం తమ ప్రయాణంలో భాగస్వామ్యులైన వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా వారు సన్మానించారు.

## శ్రీ సత్యసాయి వ్యాసరచన పోటీల్లో శ్రీ ప్రతిభ విద్యాలయకు ద్వితీయ స్థానం

### సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అధినేత దాసం శేషారావు





**ప్రత్తిపాడు, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** భగవాన్ శ్రీ సత్యసాయి 100వ జయంతి పురస్కరించుకొని ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో 9వ తరగతి చదువుచున్న మేడిబోయిన దేవిఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి స్కూల్ విభాగం ఇంగ్లీష్ మీడియంలో ద్వితీయ బహుమతి పొందినట్లు విద్యాసంస్థల అధినేత దాసం శేషారావు మీడియాకు తెలియచేసారు.కాకినాడలో సత్యసాయి రంగ భజన మందిరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఈ వ్యాసరచన పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 4,182 వివిధ విద్యాసంస్థల నుండి 1,73,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విద్యార్థుల్లో ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థిని మేడిబోయిన దేవి ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనపరచడంతో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మనీషా,నూకరాజు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియచేసారు.

## కుటుంబానికి అండగా ఉంటా... ఎమ్మెల్యే గిత్త. జయసూర్య



**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం %గాదీవీ% పాలెంకు చెందిన కాటేపోగు శేషమ్మ గారు మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కాలాకర్, కౌన్సిలర్ చిన్నరాజు, మహేష్, జాను, మాజీ కౌన్సిలర్ రమణమ్మ, శేషన్న, సాయి, తదితరులు పాల్గొనడం జరిగినది.

## టైలర్స్ యూనియన్ సభ్యులు కుమారుడు జన్మదిన వేడుకలు

### పాల్గొన్న టైలర్స్ యూనియన్ సభ్యులు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గల శ్రీ దుర్గా కోటమ్మ తల్లి టైలర్స్ యూనియన్ సభ్యులు అయిన గుదే చినబాబు శ్రీమతి యామిని కుమారుడు లవ కుష్ మనీష్ జన్మదిన వేడుకలు ఆదివారం నాతవరం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ కోటమ్మ అమ్మవారి వనములో తమ కుటుంబ సభ్యులు యూనియన్ సభ్యులతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ కొమ్మన శివ నాగేశ్వరరావు యూనియన్ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొని ముందుగా చిన్న బాబు కుమారుడికి శుభాకాంక్షలు యూనియన్ తరపున తెలియజేశారు అనంతరం యూనియన్ తరపున బహుకరణ అందజేశారు అనంతరం చినబాబు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మన అప్పారావు తంగేటి సత్యనారాయణ ఉప్పరాపల్లి సాంబమూర్తి పిచ్చుక రాజు కనితి నాగసత్తిబాబు ఉప్పరపల్లి నాగేశ్వరరావు కొమ్మూరి సత్యనారాయణ ఆశపు మాణిక్యం యర్ర వీర్రాజు కొమ్మన వరాహలబాబు మెడిద సత్యనారాయణ యూనియన్ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ ను కలిసిన జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జనసేన నేత రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలో జరిగిన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సూర్యచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. అంతకు ముందు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ ను కూడా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం అల్లూరు రోడ్డు నందు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని.. ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం చేసిన.. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ తెలుగు భాష అందరూ ఒకటిగా ఉండాలని అమరజీవి పొట్టి శ్రీరాములు ఎంత కృషి చేశారని ఆయన ప్రాణ త్యాగమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆంధ్ర రాష్ట్రం ఉన్నన్నాళ్లు ఆయన పేరు ఉంటుంది ఆయన అందరికీ ఆదర్శప్రాయుడు అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి జనసేన నాయకులు రవికుమార్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు







**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ డిసెంబర్ 15:** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# ఓజుబంద నల్లరాయి క్వారీల మూసివేతకు ఆదివాసీల ఆందోళన







**రంపచోడవరం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ నల్లరాయి మైనింగ్ కారణంగా ఆదివాసీల జీవన హక్కులు, పర్యావరణం, ఆరోగ్యం తీవ్రంగా నష్టపోతున్నాయని ఆరోపిస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఐటిడిఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. గంగవరం మండలం ఓజుబంద గ్రామ పరిధిలో ప్రజలకు తీవ్ర హానికరంగా మారిన నల్లరాయి క్వారీలను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్‌లో ఐటిడిఏ పీవో, సబ్ కలెక్టర్‌లకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల అనుమతి లేకుండానే ఓజుబంద గ్రామ పరిధిలో మూడు నల్లరాయి క్వారీలు కొనసాగుతుండగా, తాజాగా మరో కొత్త క్వారీ ప్రారంభించడాన్ని తీవ్రంగా ఖండించారు. వీటి వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి, అడవులు అంతరించిపోతుండటంతో పాటు ప్రజల ఆరోగ్యం క్షీణించడం, ఇళ్లు ధ్వంసం కావడం, పంట పొలాలకు నష్టం కలుగుతోందని తెలిపారు. అదేవిధంగా దిరిసినపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేసిన ఘటనపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు. గ్రామ బహిష్కరణ (వెలివేత)పై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి సంబంధితులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత నెల 24వ తేదీన క్వారీ వల్ల నష్టపోతున్న ఇళ్లను పరిశీలించేందుకు వచ్చిన రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ ఏడీ పాడేరు అధికారులు విచారణ పేరుతో ఆదివాసులను ఆదివాసుల మధ్య రెచ్చగొట్టి గొడవలు సృష్టించారని, బాధితులపై దాడులకు ప్రేరేపించారని ఆరోపించారు. ఈ ఘటనలపై రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ ఏడీ పాడేరు అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, రంపచోడవరం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతమంతా అక్రమ మైనింగ్ మాఫియా ఆదివాసి ప్రజలను పట్టిపీడిస్తోందని అన్నారు. మైనింగ్ శాఖ, స్థానిక రెవెన్యూ అధికారులు మైనింగ్ మాఫియాతో కుమ్మక్కై ప్రజలకు ఎలాంటి నష్టం జరగడం లేదని తప్పుడు నివేదికలు ప్రభుత్వానికి పంపిస్తున్నారని మండిపడ్డారు. నరసాపురం మెటల్ క్వారీ కారణంగా నరసాపురం, దిరిసినపల్లి గ్రామాలకు చెందిన బాధితులు నెలల తరబడి పోరాటం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. క్వారీలపై ఫిర్యాదు చేసిన బాధితులపై సెప్టెంబర్ 13న నరసాపురంలో, గత నెల 24న దిరిసినపల్లిలో పథకం ప్రకారం దాడులు చేయించారని ఆరోపించారు. ఆదివాసులు ఆదివాసుల మధ్య కొట్టుకునే పరిస్థితి తీసుకొచ్చి ఇరువర్గాలపై కేసులు నమోదు చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్‌పై పోరాటం ఆగదని, బెదిరింపులు, దాడులు వచ్చినా ఉద్యమం మరింత ఉధృతమవుతుందని కుంజ శ్రీను హెచ్చరించారు. ప్రజల జీవన హక్కులకు, పర్యావరణానికి, ఏజెన్సీ చట్టాలకు విఘాతం కలిగించే మైనింగ్ కార్యకలాపాలను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలని, లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండలరావు, బల్లెం గంగాభవాని, కుంజం లక్ష్మణరావు, చేదం పోతురాజు దొర, చోడి దొరయ్యబాబు, పాతర లోవకుమారి, బాపనమ్మ, పాపయమ్మ, మల్లమ్మతో పాటు ఓజుబంద గ్రామస్తులు, ఓజుబంద క్వారీ, నరసాపురం క్వారీ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ పథకం క్రింద మంజూరైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి.. సిపి ఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ

**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద వ్యక్తిగత గృహాల మంజూరైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని . సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ.డిమాండ్ సోమవారం నాడు నంది కొట్కూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులు గారికి. డిమాండ్లతో . కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి నందికొట్కూరు మండల కార్యదర్శి.కాటేపోగు సామన్న. అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా . రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద.1.50,000 ఎన్టీఆర్.1.00000. మొత్తం రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని పట్టణంలో దాదాపు 400 మందికి గృహాల మంజూరయ్యాయని అయితే లబ్ధిదారులకు రిజిస్టర్ కాగితాలు గాని పట్టా కాగితం గాని ఉంటేనే బిల్లు పడే పరిస్థితి ఉందన్నారు అనేకమంది ఉమ్మడికుటుంబాల్లో ఉంటూ వారసత్వపు ఆస్తిని అగ్రిమెంట్ల ద్వారా అదేవిధంగా పట్టాలు లేని వాటికి అగ్రిమెంట్ల ద్వారా కొనుగోలు చేసి అనుభవం కింద ఉండి బేస్ మట్టం నిర్మించుకోవడం జరిగిందన్నారు వీటిని పనులు తీసుకొని తహసిల్దార్ గారు పొజిషన్ సర్టిఫికెట్ (అనుబంధం) మంజూరు చేయకపోతే బిల్లులో సాంక్షన్ అయ్యే పరిస్థితి ఉండదు అన్నారు దీనివలన లబ్ధిదారులు ప్రైవేటు అప్పులకు అధిక వడ్డీలకు తీసుకువచ్చి ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చేటువంటి డబ్బులు ఏమాత్రం సరిపోక దాదాపు మూడు లక్షల పైనే పెట్టుకునే పరిస్థితి ఉందన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2017.2018. నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణంలో దాదాపువేల గృహాలు మంజూరు అయ్యాయని అప్పట్లో ఉన్నటువంటి తాసిల్దారు గారు అందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయడంతో ఇల్లు నిర్మించుకోవడం జరిగింది అన్నారు ప్రస్తుతము ఉన్నటువంటి ఎమ్మార్వో గారు జిఎన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించే పరిస్థితి ఉందన్నారు దీనివలన లబ్ధిదారులు అయోమయంలో పరిస్థితి ఉందన్నారు తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గారు ఎంపీ గారు జోక్యం చేసుకొని తాసిల్దార్ గారితో మాట్లాడి అనుబంధ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే లబ్ధిదారులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్షలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో. నందికొట్కూరు మండల కార్యదర్శి కాటపోగు సామన్న జూపాడు మండలం కార్యదర్శి టి నరసింహులు చెరుకు చెర్ల గాబ్రియల్ లింగాల శ్రీనివాసులు ఎస్ మహబూబ్ బాషా వద్దే శివ నారాయణ షికారి మధు. షరీఫ్ భాష మహిళా సంఘం నాయకురాలు. మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ బి బి ఎస్ ముత్తు జాబి. పి మణికుమారి. ఎస్ రజియా. లబ్ధిదారులు షికారి శాంతి. షికారి. మధు. బేబీ. షికారి.ఈరమ్మ. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



**దేవనకొండ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగు సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్మిక వర్గానికి సిఐటియు పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు బి వీరశేఖర్ మండల కార్మిక వర్గాన్ని, కష్టజీవులని కోరారు... సిఐటియు అఖిల భారత మహాసభల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అరుణపతాక ఆవిష్కరించాలన్న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవనకొండ ,తే, కోటకొండ గ్రామాలలో ఎర్రజెండాను కార్మికులు కష్టజీవులు కలిసి ఆవిష్కరించుకున్నారు దేవనకొండ మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సిఐటియు జెండాను మండల అధ్యక్షుడు పాండురంగడు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ మన రాష్ట్రం లో పారిశ్రామిక రాజధాని అయిన విశాఖ మహానగరంలో మొట్టమొదటిగా జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని, దేశంలో కార్మికుల సంక్షేమం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలలో రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే సంస్కృతి తేస్తున్నారని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను మొత్తంగా కలిపి నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి కార్మికుల కష్టార్జితం ద్వారా ఏర్పడిన ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్మడం, మూసేయడం జరుగుతుందని విమర్శించారు, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి ఇన్సూరెన్స్, రోడ్లు, ఎయిర్ ఇండియా ,తపాలా, రైల్వే చాలా ప్రభుత్వ రంగ సంస్థలను మూసేయడం కానీ అమ్మడం కానీ జరుగుతున్నందున కార్మికులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడుతున్నారని తెలిపారు,బ్రిటిష్ కాలం నుండి పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి 8 గంటల పని13 గంటలు చేస్తూ సమాన పనికి సమానవేతనం,పని భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని గుర్తు చేశారు, విశాఖ నగరం అభివృద్ధి అయిందంటే విశాఖ ఉక్కు ద్వారానే జరిగిందన్న విషయాన్ని పాలకులు మర్చిపోయి కార్పొరేట్ల సేవలో తరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు నమ్మి ఓట్లు వేసినా కార్మికులను ప్రజలను లెక్క చేయకుండా ప్రత్యేక హోదా విభజన హామీలు అడగలేక ప్రాణ త్యాగాల ద్వారా ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయడమా మూసి వేయడమా దుర్మార్గమైన ఆలోచనతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగాటా ఆడుతున్నాయని విమర్శించారు. ఆ సంఘటితంగా కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలుపై సమరశీల పోరాటాలకు సిద్ధమవుదామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మరియు ప్రజాసంఘాల నాయకులు తెర్నేకల్ లో మహబూబ్ బాషా ,గాజుల శ్రీనివాసులు ,లక్ష్మిరెడ్డి సుధాకర్, నాగేశ్ ,శివ,రవీంద్ర దేవనకొండలో జ్యోతిలక్ష్మి , రంగడు, మహేంద్ర రామాంజనేయులు, ఎర్రమ్మ, బేగం, నాగరాజు నరేష్ చిన్న రాయుడు బలరాముడు తదితరులు పాల్గొన్నారు




## జేగురుపాడు లో ఘనంగా జరిగిన మెగాగ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

### ,ముఖ్య అతిథిగా జేగురుపాడు సర్పంచ్ మండల వైస్సార్సీప్ పార్టీ అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ క్రిస్మస్



**తూర్పుగోదావరి జిల్లా డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** క్రిస్మస్ ముచ్చట్లు-క్రిస్తుకు చప్పట్లు కడియం మండలం వీరవరం గ్రామంలో బైబిల్ మిషన్ చర్చి సంఘపాస్టర్ రెవ సాక యేసుపాదం, శ్రీమతి రిబ్కా యేసుపాదం లు ఆధ్వర్యంలో వాలీబాల్ గ్రౌండ్ లో మెగాగ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి,ముఖ్య అతిథిగా జేగురుపాడు సర్పంచ్ మండల వైస్సార్సీప్ పార్టీ అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియచేయగా వాక్యోపదేశం వివిధ సంఘాలనుండి వచ్చిన పాస్టర్స్ రెవ కె. విజయకుమార్, రెవ ప్రకాశ్, రెవ రాజారావు రెవ ఏసురత్నం రెవ రత్నాకర్ తదితరులు హాజరైయినారు సన్నిధి స్త్రీలు బి ఎమ్ సి యూత్, సంఘ పెద్దలు ఆధ్వర్యంలో ప్రేమవిందు, నాటికలు, సాంగ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు

అఖండ భూమి

మంగళవారం 16-12-2025

# భారతదేశం లోనే అతి పెద్ద భూ దోపిడి అమరావతి కేంద్రంగా జరుగుతుంది

రాజధాని ముసుగులో జరిగే వేల యకరాలు సమీకరణలో పెద్ద కుంబకోణమే నడుస్తుంది .

అమరావతి భూ సమీకరణ పేరుతో భవిష్యత్ లో ఎంతమంది జైళ్లకు వెళ్లాల్సి వస్తుందో .

కేబినెట్ ఫైళ్ళ క్లియరెన్స్ వట్టి బూటకం . మెరుగైన పాలన కోసం ఆంధ్రులు ఎదురు చూపులు ..

మేడా శ్రీనివాస్ , ఆవేదన ,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



**రాజమహేంద్రవరం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** చంద్రబాబు కూటమి సర్కార్ లో మొట్ట మొదట జైలుకు వెళ్ళే నేతలు ఎవరు ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్త పరిచారు. అమరావతి రాజధాని పేరుతో ఇప్పటికే సుమారు 33 వేల యకరాల పైభడిన భూమిని రైతుల నుండి సి ఆర్ డి ఏ ముసుగులో బలవంతంగా సమీకరించారు . పచ్చటి వ్యవసాయంతో సాగు చేసుకుంటు ప్రకృతి సాక్షిగా మంచి అరోగ్యాలతో జీవనం సాగించిన ఆ ప్రాంత రైతుల జీవితాలు నేడు ప్రశ్నర్ధకంగా మారాయి . ప్రభుత్వాన్ని నమ్మి భూములు ఇచ్చిన రైతులకు నేడు ప్రభుత్వం నుండి ఖచ్చితమైన భరోసా లేదు . ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ బాండ్లకు విలువ లేకుండా పోయింది . బ్యాంకులు ఋణాలు సైతం ఇవ్వటం లేదు . వ్యవసాయాన్ని నమ్ముకున్నన్నాళ్ళు రైతు కుటుంబాలు నమ్మకమైన జీవితాలను అనుభవించేవారు . నేడు, రేపు పరిస్థితి ఏమిటి ! బిడ్డల భవిష్యత్ ఏమిటి అంటు రైతులు మానసిక వేదనకు నిత్యం గురవుతున్నారు . ఇప్పటికే రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పై భడి కావొస్తుంది . రైతుల నుండి భూములు తీసుకుని సుమారు 10 ఏళ్లు కావొస్తుంది . భూములు అయితే ప్రభుత్వం తీసేసుకుంది . ఆ భూమిపై రైతుల హోక్కులను మాత్రం ఆవిరిని చేసేసారు . రైతుల బిడ్డలు చదువులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారు . రాజధాని నిర్మించేది ఎప్పుడు . ఆ స్వప్నన్ని మనలో ఏ ఒక్క రైతు అన్నా చూస్తారా ! కనీసం బిడ్డలైనా రాజధానికి ఇచ్చిన భూముల ప్రతిఫలం అనుభవిస్తారా ! అనే ఆదోళనలో అమరావతి చుట్టు ప్రక్కల రైతులు నిరాశ , నిస్పృహలతో కొట్టు మిట్టాడుతున్నారని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు . అమరావతి కేంద్రంగా రాజధాని పేరుతో జరుగుతున్న మొత్తం భూ దోపిడికి సంబందించి జరుగుతున్న మోసం యావత్ భారతదేశం లోనే అతి పెద్ద కుంబకోణంగా చరిత్రలో నిలిచిపోతుంది . సజావుగా పాలన సాగించ గలిగే ప్రభుత్వాలను ప్రజలు ప్రోత్సహిస్తే భవిష్యత్ లో అమరావతి కేంద్రంగా జరిపిన భూ సమీకరణకు బాధ్యులైన ప్రభుత్వ యంత్రాంగంలో అత్యంత కీలకమైన అధికారులు, ప్రజా ప్రతినిధులు జైలుకు వెళ్ళాల్సిన పరిస్థితులు తప్పవన్నారు. ఒక పోలవరం జాతీయ ప్రాజెక్ట్ , తెలంగాణాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ , జాతీయ స్థాయిలో హెరాల్డ్ , కోల్, టెలికంమ్ ఇతర కుంబకోణాలు అమరావతి భూ కుంబకోణం ముందు చాలా చిన్నవన్నారు . ఈ మధ్య కాలంలో చైనా మంత్రికి అవినీతి కేసులో ఉరి శిక్ష ఖరారు సంఘటన ప్రపంచంలో అనేక దేశాల పౌరులను ఆలోచింప చేస్తున్నాయి . నిజానికి ఆ దేశాల కన్నా భారతదేశం లో విలువలు, దైవ బలం గల ప్రకృతి శక్తి మెండుగా వున్నాయణి ప్రపంచ దేశాలు బావిస్తాయి . అలాంటిది అవినీతి , పేదరికం , పాలనా కాలుష్యం భారతదేశానికి శాపంగా వెంటాడుతున్నాయి . అమరావతి భూ దోపిడి ఏదో ఒక రోజు ప్రపంచం లోనే అతి పెద్ద భూ కుంబకోణంగా చరిత్రలో నిలిచి అమరావతి ఖ్యాతికి మకిలి పట్టించటం ఖాయంగా కనపడుతుంది . కొన్నాళ్లకు అమరావతిలో రైతులుగా జీవించిన వాళ్లకు సెంటు భూమి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యం లేదన్నారు . ప్రస్తుతం అమరావతిని భూచిగా చూపిస్తు ప్రపంచ కార్పొరేట్స్ శక్తులు , కొంతమంది అపర కుబేరులు బారి స్థాయిలో వర్తక , వాణిజ్యాలను నడిపించేస్తున్నారు . చివరకు అమరావతి చుట్టు ప్రక్కల స్థానికులకు , రైతులకు మిగిలేది శున్యం మాత్రమేనన్నారు . ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 6 కోట్ల మంది జనాభా వుంటే అప్పులు లక్షల కోట్లల్లో వున్నాయి . అప్పులకు తగిన అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా కనపడక పోవటం బాదాకారం . ఆంధ్రప్రదేశ్ లో భూ దోపిడి , ఆర్థిక దోపిడి , మద్యం, ఇసుక, గంజాయి వంటి ప్రమాదకర మత్తు ప్రదార్ధాలు, పాలనా అధికార దుర్వినియోగంతో బలపడుతున్నాయి . ఆంధ్రులును నిత్యం అర్ధనాదాలు వెంటాడుతున్నాయని ఆయన సూటిగా ఆరోపణ చేసారు . ప్రస్తుతం అమరావతి రాజధాని పేరుతో జరుపుతున్న భూ సమీకరణ ప్రపంచ స్థాయిలో ఏ రాజధాని నిర్మాణానికి సేకరించని అతిపెద్ద భూ సమీకరణ కుంబకోణం జరుగుతుంది. పూర్తిగా రాజధాని నిర్మాణం జరిగే సమయానికి ఏ ఒక్క రైతు వద్ద సొంత భూమి లేకుండా చేయటమే రాజధాని నిర్మాణంలో జరుగుతున్న మహా భూ కుంబకోణం . రైతులను మాయ చేస్తు వాళ్ళ బంగారు భవిష్యత్ ను బుగ్గి చేయటమే అమరావతి రాజధాని నిర్మాణంలో అంతర్గత రాజకోట రహస్యం . ఈ తరహాలో రైతులు మోసపోయే ప్రక్రియకు రైతులే సంఘటీతంగా భూములు ఇవ్వటమే ఈ మాయాజాలానికి ముడి సరుకుగా కుట్రలు రూపొందించారు . నన్ను దోచుకో, నన్ను దోచుకోండి అని పోటి పడి మోసపోవటమే అమరావతి భూ మాయ ప్రాజెక్ట్ డిజైన్ చేయటం అత్యంత బాధకరమన్నారు . పూర్తిగా మోసపోయిన తదుపరి గగ్గోలు పెట్టి తిరగబడి ప్రశ్నిస్తే అధికార మదంతో భూములు ఇచ్చిన రైతులను లాఠీలతో కొట్టిస్తారు . అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపుతారు . పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ మార్పు జరిగిన నాడు మాత్రమే రైతులు సంతోషం గాను , భద్రత గాను జీవిస్తారు . జై ఆంధ్ర ఉద్యమ స్పూర్తితో ఏర్పడే ప్రభుత్వం ఏర్పడితే ఇప్పుడు

**భూ సమీకరణ జరిపిన పాలకులు , అధికారులు ఖచ్చితంగా జైళ్లకు వెళ్ళటం ఖాయమని ఆయన జరగబోయే భవిష్య వాణి చెప్పారు .**

ఈ మధ్య కూటమి సర్కార్ రధ సారధి చంద్రబాబు నాయుడు తన కేబినెట్ లో ఫైళ్ళ క్లియరెన్స్ లో ఒకటి నుండి ఐదు వరకు మాత్రమే గొప్ప ర్యాంకింగ్ ప్రకటించారు . మిగిలిన మంత్రులు శు న్యం అని నేరుగా బాహటంగా చెప్పారు . ఒకటి నుండి ఐదు లో గల ఆ మంత్రులు కూడా త్వరగా క్లియర్ చేసిన ఫైళ్ళు ప్రజా ప్రయోజనాలుకు సంబందించినవి కావని , అవి సొంత ప్రయోజనాలకు సంబందించినవిగా పూకార్లు సికార్లు చేస్తున్నాయన్నారు . ఆంధ్రప్రదేశ్ కు రాజధాని అమరావతి అని ప్రచారం చేస్తున్న ప్రస్తుత రాజధాని కేంద్రంకు అసలు అమరావతి కేంద్రానికి ఎట్టి సంబంధం లేదని చారిత్రిక వాస్తవాలు చెబుతున్నప్పటికి సృష్టించిన అమరావతినే ప్రచారం చేస్తుండటమే ఒక పెద్ద మోసం కాదంటారా ! అసలు చారిత్రిక అమరావతికి ద్రోహం చేస్తున్న పుడు రాజధాని నిర్మాణంలో కూటమి సర్కార్ కు చిత్తశుద్ధి ఎందుకు ఉంటుంది . నేటికి చట్ట బద్దత లేని అమరావతి రాజధానికి ఆంధ్రుల భవిష్యత్ ను తాకట్టు పెడుతూ లక్షల కోట్లు ఎందుకు అప్పులు చేస్తున్నాట్టో ఖర్చు పెడుతున్నట్టో చెప్పగల దమ్మున్న యంత్రాంగం నేడు వుందా ! నేడు పాలకులు చేస్తున్న అప్పులు ఆంధ్రుల భవిష్యత్ కు ఒక శాపంగా వెంటాడుతున్నాయి . అభివృద్ధి శున్యంగా మారుతుంది . రైతుల భూములు పోటుంటాయి . ప్రస్తుత పాలకులు , కార్పొరేట్, విదేశీ శక్తులు అత్యంత సంపన్నులుగా మన భవిష్యత్ తరాలను సాసిస్తు బ్రిటిష్ పాలనను మై మరిపించే బానిస పాలనను మన బిడ్డలు అనుభవిస్తారు . ఇదే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాజధాని నిర్మాణం అని గుర్తించి బిడ్డల భవిష్యత్ కోరుకునే ప్రతి ఆంధ్రుడు , ప్రతి రైతు కుటుంబం బలహీనతలకు తావు లేని విధంగా ఆంధ్ర మహాసభ – జై ఆంధ్ర ఉద్యమ స్పూర్తితో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ నిర్మాణాన్ని అభివృద్ధిని సాధించుకుందాం. ఈ మహోన్నత ఉద్యమ నిర్మాణంలో ప్రతి ఆంధ్రుడు , రైతు కుటుంబాలు, యువత, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు , పట్టభద్రులు పాల్గొనాలని , ఈ బంగారు ఆంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని జై ఆంధ్ర అనే వజ్ర సంకల్ప నినాదంతో సాధించికుందాం అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు ..

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెంద్యాల కామరాజు అధ్యక్షత వహించారు .**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి, దుడ్డే త్రినాద్ , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్, కారుమూరి యుగంధర్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , వాడపల్లి జ్యోతిష్ , దోషి నిషాంత్ , చల్లా అఖిల్ , చల్లా సాంబశివరావు , వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళి కృష్ణ , సుంకర వెంకట భాస్కర రంగారావు , లంక వీర వెంకట సత్యనారాయణ , అడపా శేషగిరి , తదితరులు పాల్గొనియున్నారు ..

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ

మార్గాని భరత్ ఆధ్వర్యంలో వెల్లువెత్తిన జగనన్న సైన్యం...

రాజమహేంద్రవరంబీ అఖండ భూమిబీ

సంతకాల సేకరణ పెట్టెలు జిల్లా పార్టీ కార్యాలయం నుండి తాడేపల్లి పార్టీ కార్యాలయంనకు పంపే కార్యక్రమంలో భాగంగా......

సిటీ పార్టీ కార్యాలయం నుండి బొమ్మూరు ప్రెసిడెంట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ...

సుమారు 500 వాహనాలతో జిల్లా పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ...

అక్కడ నుండి కొవ్వూరు రోడ్ కం రైలు వంతెన దాటే వరకు సాగిన ర్యాలీ...

పాల్గొన్న తూర్పు గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు పార్టీ శ్రేణులు...









**డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం సంతకాల సేకరణ పత్రాలను రాజమండ్రి నుండి తాడేపల్లి పార్టీ కార్యాలయమునకు పంపే కార్యక్రమంలో సిటీ పార్టీ కార్యాలయం నుంచి జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...

**కదలి వచ్చిన సిటీ పార్టీ కేడర్ సుమారు 500 వాహనాలతో ర్యాలీ..**

తొలుత మోరంపూడి జంక్షన్ లో డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీగా వెళ్ళి జిల్లా పార్టీ కార్యాలయం కు చేరుకుని తదనంతరం సంతకాల సేకరణ పత్రాల వాహనాన్ని కొవ్వూరు రోడ్ కం రైలు వంతెన దాటాక తాడేపల్లి కి పంపిన జగనన్న సైన్యం... భరత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజల నుండి కూడా వ్యతిరేకత సుస్పష్టంగా కనపడుతుంది అని సుమారు 50000 పత్రాలను కేవలం సిటీ లోని ప్రజలతోనే సంతకాలు చేయించామని, అనూహ్య స్పందన ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వచ్చి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయొద్దని సంతకాలు చేశారని తెలిపారు. ఈ నెల 18 వ తేదీన జగన్ గవర్నర్ ను కలుస్తారని ఈ కోటి సంతకాల పత్రాలను అందచేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరనున్నట్టు భరత్ తెలిపారు... ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కుడిపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు

వృద్ధులకు వికలాంగులకు పలు సేవా కార్యక్రమాలు పండ్లు, దుప్పట్లు, భోజనాలు



**రాజమహేంద్రవరం రూరల్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టేకుమూడి గణేష్, శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి శ్రీను ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. నామవరం వి.ఎస్ . మహల్ వద్ద ఉన్న మానవీయ ఐక్య అసోసియేషన్ ఆశ్రమంలో మాసా ఫౌండేషన్ లో 50 మంది వృద్ధులకు, వికలాంగులకు అల్పాహారం, రగ్గులు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి శ్రీ ను, శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి శ్రీను, గెద్దాడ వెంకట కృష్ణ, వడిశల నారాయణ రావు, గుత్తుల వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీను, నోట్ల కుమార్, జిత్తుగ శ్రీను, పితాని మహాలక్ష్మి, పిల్లి భాస్కర రావు, సూరంపూడి శ్రీహరి రావు, కడలి శ్రీనివాస్, పంపన శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ ఈఊరి గణేష్



**చెరుకుపల్లి, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం ఇకనైనా మానుకోవాలని వైయస్సార్సీపి రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమానికి అనుకున్న దానికన్నా ప్రజల నుండి విశేషమైన రైతు స్పందన వచ్చిందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ ప్రైవేటీకరణ ప్రక్రియను ప్రభుత్వం కొనసాగిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఆయన తెలిపారు. కోటి సంతకాలు ప్రక్రియలో భాగంగా సంతకాలు చేసిన పత్రాలను సోమవారం గుల్లపల్లి క్యాంప్ ఆఫీస్ నుండి డాక్టర్ ఈవూరు గణేష్ ర్యాలీగా బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల మాజీ సర్పంచ్ ఆర్ఈ గుండాలయ్య గౌడ్ మృతి



**క్రిష్ణగిరి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చిట్యాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఆర్ఇ గుండాలయ్య గౌడ్ (64) అనారోగ్యంతో మృతి చెందారు. స్వర్గీయ గుండాలయ్య గౌడ్ చిట్యాల సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి తోపాటు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. ఈయన మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కేఈ జయన్న లు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ, కేఈకుటుంబం గుండాలయ్య గౌడ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటుందన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ కెఈ జయమ్మ, ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు మద్ది శ్రీరాములు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గురు స్వామి, తెలుగు యువత అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, ఆలంకొండ రఫీ సాహెబ్, ఎస్ హెచ్ ఎర్రగుడి సజ్జాద్ అహ్మద్, ఎరుకల చెరువు సర్పంచ్ ప్రవీణ్, మాజీ ఎంపీడీవో మురళీమోహన్, మాజీ ఏఈ ఆదినారాయణ తోపాటు పలువురు టిడిపి నాయకులు గుండాలయ్య గౌడ్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ ఈఊరి గణేష్



**చెరుకుపల్లి, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం ఇకనైనా మానుకోవాలని వైయస్సార్సీపి రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమానికి అనుకున్న దానికన్నా ప్రజల నుండి విశేషమైన రైతు స్పందన వచ్చిందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ ప్రైవేటీకరణ ప్రక్రియను ప్రభుత్వం కొనసాగిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఆయన తెలిపారు. కోటి సంతకాలు ప్రక్రియలో భాగంగా సంతకాలు చేసిన పత్రాలను సోమవారం గుల్లపల్లి క్యాంప్ ఆఫీస్ నుండి డాక్టర్ ఈవూరు గణేష్ ర్యాలీగా బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా దర్బార్ సందర్భంగా పెంట గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని డ్రైలపై నిర్మించిన దుకాణాలు తొలగించాలని శ్రీశైలం మండల తహసిల్దార్ కి వినతి



**శ్రీశైలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మండలం సుండి పెంట గ్రామంలో మండల తాసిల్దార్ ఆఫీస్ నందు సుండిపెంట గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజా దర్బార్ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నందు.శ్రీశైలం మండల తాసిల్దార్ శ్రీనివాసుల కి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం వినతి పత్రంఇచ్చి ఆయనతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ అధికారులు రోడ్డు కొలతలు వేసి రెండు నెలలు అవుతున్న. అతిగతి లేదని కొంతమంది రోడ్ల నిర్మాణ పనులను అడ్డుకోవడం అభివృద్ధిని అడ్డుకోవడం అవుతుందని ఇలాంటి చర్యలు మానుకోవాలని గ్రామం అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులతో పోరాటం చేయాల్సిన వారు ఇలాంటి పనులు బాధాకరమనితక్షణమే సుండి పెంట గ్రామంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని గుంతలు పడి ప్రజలు వాహనదారులు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని యుద్ధ ప్రాతిపైన రోడ్ల నిర్మాణం చేపట్టాలని. కొంతమంది డ్రైనేజీ లుమూసివేసి అక్రమంగా వాటిపై దుకాణాలు ఏర్పాటు చేశారని వాటిని తక్షణము తొలగించి రోడ్డు విస్తరణ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా. నియోజవర్గ ఎమ్మెల్యే స్థానికులతోసమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతున్నప్పుడు ఎవరు ను పెదవి మెదపలేదు కానీ ఉన్నట్టు ఉండి రోడ్లు ఆపమని చెప్పడం బాధాకరమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజా దర్బార్ సందర్భంగా మండల తాసిల్దారు ని కోరడమైనది స్పందించిన ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికితీసుకెళ్తామని ఆయన తెలపడం జరిగింది .వారిని కలిసిన వారిలో టి యు సి ఐ నాయకులు మల్లికార్జున బాబుమల్లికార్జున కామేశ్వరి.

## వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో పొట్టి శ్రీరాములు వేడుకలు





**పుల్లల చెరువు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె అంకమరావు ఏవో పి బాలు నాయక్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె అంకమరావు స్టూడెంట్స్ కి పొట్టి శ్రీరాములు గురించి వివరిస్తూ పొట్టి శ్రీరాములు జయంతి ప్రతి సంవత్సరం మార్చి 16న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు వివిధ సంస్థల ద్వారా ఘనంగా జరుపుకుంటారు, ఆయనకు నివాళులు అర్పిస్తారుబీ 2025-26ను ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పొడవునా నిర్వహించనుంది, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయనుంది. ఆయన జయంతి వేడుకలలో విగ్రహానికి పూలమాలలు వేయడం, ప్రసంగాలు చేయడం, వ్యాస రచన, క్విజ్ పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆంధ్ర రాష్ట్ర కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు జ్ఞాపకాలు నేటికీ తమిళనాడులో ఉన్నాయి. ఒకనాడు తెలుగు వాళ్లకు ప్రధాన పటనంగా ఉండే మద్రాసు (ప్రస్తుతం చెన్నై) లో పొట్టి శ్రీరాములు దీక్ష చేశారు. అని ఆయన అన్నారు. అలాగే ఏవో పి బాలు నాయక్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రధానంగా రచనల కంటే తన త్యాగాలతో, పోరాటాలతో ప్రసిద్ధి చెందారుబీ ఆయన రచనలు ప్రత్యేకంగా పుస్తక రూపంలో లేనప్పటికీ, ఆయన చేసిన కృషి, నిరాహార దీక్షలు, హరిజనోద్ధరణ కార్యక్రమాలు, గాంధేయవాద సిద్ధాంతాల వ్యాప్తి వంటివి తెలుగు సాహిత్యం, చరిత్రలో ముఖ్యమైనవి, ఇవి అనేక పుస్తకాలు, వ్యాసాలకు ప్రేరణగా నిలిచాయిబీ ఆయన రచనల కంటే ఆయన జీవితమే ఒక గొప్ప సందేశంగా పి బాలు నాయక్ స్టూడెంట్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే అంకమరావు ,ఏవో పి బాలు నాయక్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు



**శంఖవరం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** వైద్య విద్యను అన్ని వర్గాల వారికి అందుబాటులోకి తెచ్చేందుకు గత వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్మిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేస్తుందని ప్రతిపాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఆరోపించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా ప్రత్తిపాడు ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో శంఖవరం మండలంలోని కత్తిపూడి నుండి కాకినాడ వరకు ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నారని, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 60 వేల సంతకాల సేకరణ పూర్తయింది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలోనే ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. కూటమి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా చేసే పనులపై వైసీపీ నేతలు, కార్యకర్తలు వీరోచితంగా పోరాటం సాగిస్తామన్నారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, వైసీపీ నేతలు వాసిరెడ్డి జమీలు, జీలకర్ర లక్ష్మణ్, నరాల శ్రీనివాసరావు, సకురు గుర్రాజు, ఈగల రవికుమార్, గంగ సతీష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

ఘన నివాళులర్పించిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్.,



**రాజమహేంద్రవరం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., మాట్లాడుతూ... తెలుగుజాతికి ప్రత్యేక గుర్తింపునిచ్చిన మహనీయుడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారని, ఆయన చేసిన నిరాహార దీక్ష, త్యాగస్ఫూర్తి, భావితరాలకు ఆదర్శం అని, తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఆయన కలలను సాకారం చేయడమే మన అందరి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి (ఎస్ బి) శ్రీ బి. రామకృష్ణ గారు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

# హిందూ దేవాలయాలు,దైవ కార్యక్రమాలకు మాత్రమే నా సహకారం.

-వ్యక్తిగత అవసరాలకు నన్ను సంప్రదించవద్దు.

-ప్రముఖ పారిశ్రామికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.



**కిర్లంపూడి, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** చిల్లంగి, జగపతినగరం, కిర్లంపూడి మూడు గ్రామాల మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మూడు గ్రామాల ప్రజలకు ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్యమైన మనవి చేసారు. మన మూడు గ్రామాల్లో ఇకపై జరగబోవు హిందూదేవాలయాల అభివృద్ధి, దైవ కార్యక్రమాలకు నా సహాయ సహకారాలకు నన్ను మాత్రమే సంప్రదించాలన్నారు. వ్యక్తిగత అవసరాలకు నన్ను సంప్రదించవద్దని సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మూడు గ్రామాల్లో నా తరపున ఎవర్నీ నియమించలేదని, నా కార్యక్రమాలను నేను మాత్రమే చూసుకుంటున్నానని, కావున నన్ను మాత్రమే సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు. నన్ను ఎవరైనా సంప్రదించాలంటే ఒక నార్మల్ మెసేజ్ పెట్టండన్నారు. మెసేజ్ చూసి నాకు వీలుకుదిరిన సమయంలో ఫోన్ లో సంప్రదిస్తానని సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ తెలిపారు. నాయందు దయవుంచి నన్ను అర్థం చేసుకుని ఫోన్ కాల్స్ గాని, వాట్సాప్ మెసేజ్ కానీ పెట్టవద్దని మరొక్కసారి విన్నవించారు. మరొక్కసారి చెబుతున్నాను నేను హిందూ,దైవ కార్యక్రమాలకు మాత్రమే నా వంతు సహకారం అందిస్తానని, వ్యక్తిగత అవసరాలకు నేను ఎటువంటి సహాయం చేయనని, నా తరపున మూడు గ్రామాల్లో ఎవరిని నియమించలేదని మరొక్క సారి తేట తెల్లం చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఈ సందర్భంగా సుధాకర శ్రీ వినాయక వర్మ కోరారు

# జై వాసవి.. జై జై వాసవి

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కు ఘనమైన నివాళులు...



**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సోమవారం అమరజివి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళు లర్పించిన పట్టణ ఆర్యవైశ్యులు నందికొట్కూరు. శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా స్థానిక వాసవి కన్య ప్రవేశ దేవస్థానం నుండి బయలుదేరి పొట్టి శ్రీరాములు గారి సర్కిల్ చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు మిత్ర సంఘాల సభ్యులు. ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగరీతిని కొనియాడిన (ఉమ్మడి జిల్లాలు కర్నూలు, నంద్యాల మరియు పట్టణ మాజీ అధ్యక్షులు వీరబొమ్మ నాగ సత్యనారాయణ గారు. ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమము లో పాల్గొని జయప్రదం చేసిన సంఘం సభ్యులు పట్టణ అధ్యక్షులు భీమిశెట్టి జయరామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీనివాసులు, కోశాధికారి వీరబొమ్మ శ్రీనివాసులు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు గ్రంథె కృష్ణమూర్తి ,%ూాఎ్రూాూ% అధ్యక్షులు కలికి శ్రీనివాసులు , మురారి ప్రవీణ్, మాకం సుబ్బారావు, దిండుకుర్తి నాగేశ్వరరావు, సర్విశెట్టి పార్థసారథి, కొప్పరపు నాగరాజు, అరవేటి జనార్ధన్,భీమిశెట్టి మురళీకృష్ణ, బలుసా నాగరాజు, బచ్చు వెంకట శేషపని,కొండా శరత్, మాకా రాజు, బద్రిశెట్టి విజయకుమార్,బద్రిశెట్టి సురేష్, దొంతు నెహంత్, చిత్రాల విజ్జి, భీమిశెట్టి నరేష్,భీమిశెట్టి సాయి, మాలే రాజేష్, కొవ్వూరు పద్మ కుమార్, కలికి శేషయ్య, మేడం గురు ప్రసాద్,సేగు నాగరాజు గార్లు పాల్గొని కార్యక్రమం జయప్రదం తెలియజేసినారు అని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిమిశెట్టి జయరామకృష్ణ గారు తెలియజేసినారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లంచ్ మీటింగ్





**ఢిల్లీ,శ్రీశైలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** న్యూ ఢిల్లీలో సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ టీడీపీ పార్లమెంట్ సభ్యులతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటిలో లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆమె ఇంటికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటు టీడీపీ పార్లమెంటు సభ్యులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటికి రాగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంత్రి నారా లోకేష్ తో పాటు తోటి పార్లమెంట్ సభ్యులకు సాధర స్వాగతం పలికారు. ఢిల్లీలోని తన ఇంటిలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, నాతోటీ ఎంపీ లకు భోజనానికి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు

# ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా CMRF చెక్కుల పంపిణీ..



**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా నందికొట్కూరు పట్టణానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్. మురళీకృష్ణ కి రూ.4,00,000/-, కేశవకి రూ.75,000/-, ఎస్. కుమారికి రూ.45,046/-ల చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి గారు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాఓం శ్రీ శివ ఆర్ట్సు అకాడమి, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, వినాయక కౌత్వం, భో శంభో, శివస్తుతి, శివాష్టకం, ఓం నమ:శివాయ తదితర గీతాలకు లక్ష్మి, పవిత్ర, మాధవిశంకర్, ప్రభావతి, మోక్షజ్ఞ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# రామసముద్రంలో జడ్.పి.హెచ్స్ స్కూల్లో పొట్టి శ్రీరాములు జయంతి





**పుల్లలచెరువు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో రామసముద్రం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ సిహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు కేరిర్ గైడెన్స్ గురించి అవగాహనా గురించి వారి భవిష్యత్ లో ఏమి చదవాలి ఏ గ్రూప్ తీసుకుంటే ఏ ఉద్యోగానికి సెలెక్ట్ అవుతాము వాటి గురించి క్లుప్తముగా వివరించటంజరిగినది. అదేవిధంగా ప్రిన్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసిన పొట్టి శ్రీరాములు జ్ఞాపకాలు నేటికీ తమిళనాడులో ఉన్నాయి. ఒకనాడు తెలుగువాళ్లకు ప్రధాన పట్టణంగా ఉండే మద్రాసు( ప్రస్తుతం చెన్నై)లో పొట్టి శ్రీరాములు దీక్ష చేశారు. ఆ ప్రాంతాన్ని బీబీసీ సందర్శించింది. 215 రాయపేట హైరోడ్డు, మైలాపూర్‌లో అప్పటి మద్రాసు మాజీ స్పీకర్ బులుసు సాంబమూర్తి అద్దెకు ఉన్న ఇంటిముందు అరుగుపైన శ్రీరాములు దీక్షకు దిగారు. పొట్టి శ్రీరాములు స్మారకార్థం 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ ఇంటిని కొనుగోలు చేసింది. 2001లో ఆ భవనం స్థానంలో మూడంతస్తుల భవనం నిర్మించారు. మెదట గ్రౌండ్ ఫ్లోర్లో ఒక హాలు ఉంటుంది. అందులో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేశ్వారు. ఆ హాలులో ఆనాటి ఫోటోలు, పత్రికల్లో వచ్చిన కటింగ్స్ ఫ్రేములను ప్రదర్శనకు పెట్టారు.మెదటి అంతస్తులో మీటింగ్ హాలు ఉంటుంది. అకేషన్ ఉన్నప్పుడు తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుంటాయి. రెండవ అంతస్తులో లైబ్రరీ ఉంటుంది. అక్కడ ప్రాచీన పుస్తకాలు ఉన్నాయి. అయితే, అది ప్రజలకు అందుబాటులో లేదు. దాన్ని అందుబాటులోకి తేవడానికి దాతలు నిధులు ప్రకటించినా సాంకేతిక కారణాల వల్ల అది ఇంకా అందుబాటులోకి రాలేదు. దానిపైన ఒ గది ఉంది అందులో ఆ భవనాన్ని చూసుకోవడానికి ఉండే కేర్ టేకర్స్ ఉంటారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లంచ్ మీటింగ్..



**నందికొట్కూరు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** న్యూ ఢిల్లీలో సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ టీడీపీ పార్లమెంట్ సభ్యులతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటిలో లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆమె ఇంటికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటు టీడీపీ పార్లమెంటు సభ్యులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటికి రాగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంత్రి నారా లోకేష్ తో పాటు తోటి పార్లమెంట్ సభ్యులకు సాధర స్వాగతం పలికారు. ఢిల్లీలోని తన ఇంటిలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, నాతోటీ ఎంపీ లకు భోజనానికి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# పేదలకు ఉచిత వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం-బదిరెడ్డి గోవింద్





**ఏలేశ్వరం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాలతో ఏలేశ్వరం టౌన్ ప్రెసిడెంట్ శిడగం వెంకటేశ్వరరావు,వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో కోటి సంతకాల వినతి పత్రాల బాక్సులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించే కార్యక్రమంలో పాల్గొనటానికి భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందకుండా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటిమందికి పైగా ప్రజలు సంతకాలు చేయడం దేశావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని గోవింద్ అన్నారు.మా నాయకులు ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు ఏలేశ్వరం టౌన్, రూరల్ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లోగీసు శేఖర్,భీశెట్టి రాజా,సిరిపురపు రాజేష్,దత్తి రాజా,బంటుపల్లి శ్రవణ్,ఈపి రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....



**గుండాల డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆలేరు మోజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో ఆయన పార్టీ నాయకులతో కలిసి, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని సంవత్సర పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి విరుద్ధంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ద్వారా గ్రామాలకు అధిక నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ఆర్మూర్ కమిషనర్ గా శ్రావణి

-ఆర్మూర్ రాజకీయాలకు తట్టుకుంటారా..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ కమిషనర్ గా గ్రేడ్ వన్ ఆఫీసర్ శ్రావణి సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. కమిషనర్ రాజు ఏసీబీకి చిక్కి సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో నిజామాబాద్ నగర డిప్యూటీ కమిషనర్ గా ఉన్న రవి బాబు ఆర్మూర్ ఇన్చార్జి కమిషనర్ గా కొన్ని రోజులపాటు పనిచేశారు. రవి బాబు స్థానంలో రెగ్యులర్ కమిషనర్ గా గ్రేడ్ వన్ ఆఫీసర్ శ్రావణి ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గా నియామకమయ్యారు.

**ఆర్మూర్ రాజకీయాలకు లేడీ కమిషనర్ తట్టుకుంటారా**

బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రతిరోజు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొనీదే నాయకులకు నిద్ర పట్టదు. ఆర్మూర్ పట్టణానికి గుండెకాయ లాంటి మున్సిపల్ కార్యాలయం పై పట్టు సాధించాలని మూడు పార్టీల నాయకులు ఆరట పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లేడీ కమిషనర్ ఆర్మూర్ రాజకీయాలకు తట్టుకొని నిలబడతారా అని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది.

# సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విజయవంతం చేయండి



**బెల్లంపల్లి డిసెంబర్ 15(అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నంలో ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలో ఆర్ఎస్ఎస్ బిజెపి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని కార్మికులు కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని సిఐటియు బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్ పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు బెల్లంపల్లి ఆఫీస్ ముందు సిఐటియు నాయకులు ఎస్ ప్రభాకర్ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ మున్సిపల్ అండ్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్.కె యాకూబ్ పి.సుమన్,కే కమల్,బి. లక్ష్మీనారాయణ,ఓ.రవీందర్,పి.రాజేష్, ఈ.రవి తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు 100 రోజులు ప్రణాళిక అమలు చేయాలి

మండల విద్యాశాఖ అధికారి ఎం.జె ఇందిరా ప్రసాద్





**పుల్లల చెరువు డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి %వీ. జీ%. ఇందిరా ప్రసాద్ సోమవారం నాడు పుల్లలచెరువు మరియు పిడికిటి వారి పల్లి లో 10వ తరగతి విద్యార్థుల 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా స్టడీ అవర్స్ ను తనిఖీ చేశారు. 10 వ తరగతి విద్యార్థులకు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకొని పదో తరగతి నందు మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు.విద్యార్థులతో పాఠ్యప్రణాళిక గురించి ముచ్చటించి స్ఫూర్తి నింపారు. ప్రతీ పాఠశాలలో 100 రోజుల ప్రణాళికలు అమలు జరుపాలనీ ఉ.8 గంటలకే పాఠశాల కు హాజరు కావాలనీ సాయంత్రం 5 గంటల వరకు బోధనా ప్రణాళికలు అమలు జరుపాలన్నారు.ప్రతీరోజూ తప్పనిసరిగా సాయంత్రం 4 -5 గంటల మధ్య 20 మార్కులకు స్లిప్ టెస్ట్ నిర్వహించి ఫలితాలు వెంటనే ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. విద్యార్థులకు మంచి మార్గనిర్దేశం తో మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులకు తర్ఫీదునివ్వాలన్నారు.ఈ 100 రోజుల కార్యక్రమంలో ఎటువంటి సెలవులు వుండవన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎం. జే . ఇందిరా ప్రసాద్ పాఠశాలను సందర్శించి తగు సూచనలివ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి %వీ. జీ% ఇందిరా ప్రసాద్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభు జీ, జయమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్ నందు టు వీలర్ త్రీ వీలర్ బహిరంగ వేలం

**చెరుకుపల్లి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ కేసులలో పట్టుబడిన రెండు 2 వాహనములను అనగా ఒక ఆటో మరియు ఒక యమహా ఫస్స్ బైక్ ను ది:16.12.2025 ఉదయం 11:00 గంటలకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిడెంట్, బాపట్ల వారి సమక్ష%శీ%లో నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలం నిర్వహించబడును కనుక ఆసక్తి గల పాటదారులు వేలం పాటలో పాల్గొనగలరు.మరిన్ని వివరముల కొరకు మా నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయము నందు సంప్రదించగలరు. ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్

# గ్రామ అభివృద్ధి కోసం స్వామి ని గెలిపించండి...

ప్రజలను కోరిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్....





**మోటకొండూర్ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు బలపరిచిన కందుల స్వామి అలియాస్ చిరంజీవిని భారీ మెజార్టీతో గెలిపించి, గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలో కందుల స్వామి అలియాస్ చిరంజీవి విజయం కోసం నిర్వహించిన ఇంటింటికి ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. గ్రామ అభివృద్ధి దేంగా పనిచేస్తున్న స్వామికి ప్రజలు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించి, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మోటకొండూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, నాయకులు బీజని భాస్కర్, దడిగే పరుశురాములు, బరిలో నిలిచిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# బెల్లంపల్లిలో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ వైద్య శిబిరం



**బెల్లంపల్లి డిసెంబర్ 15(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తిలో సోమవారం ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. అట్టి శిబిర పర్యవేక్షణకు వచ్చిన జిల్లా క్షయ నివారణ అధికారి డా.సుధాకర్ నాయక్ అండ్ స్తానిక అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సుచరిత అక్కడ హాజరైన రోగులు,ప్రజలతో మాట్లాడారు.ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు,ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు.క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ,చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు.వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని,అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు.తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు.అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారికి 82మందికి ఇంటి దగ్గరే పోర్టబుల్ ఎక్స్ రే ద్వారా ఎక్స్ రే తీయడం జరిగింది.ఈ శిబిరంలో జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సురేందర్, క్షయవ్యాధి సూపర్ వైజర్ శశికాంత్,టిబి హెల్త్ విజిటర్ వెంకటేష్,ఏఎన్ఎం రుబియ, స్నేహ ఆశ కార్యకర్తలు సేవలందించారు...

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలి...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జిల్లా పాలనాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ %-% జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి మూడవ విడత ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సోమవారం దిశానిర్దేశం చేశారు. ఈ నెల 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరగనున్న బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో బాన్సువాడ, బిచ్కొండ, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్ద కోడపగల్ మండలాలలో చేపట్టవలసిన ఏర్పాట్ల పై జిల్లా పాలనాధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ , జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణరెడ్డి సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జడ్పీ సీఈఓ, ఆర్డీఓలు, డీఆర్డీఓ, డీఎల్పీఓ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి



అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జనరల్ అబ్జర్వర్ లు మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ సక్రమంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలనీ, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలనీ, అలాగే భోజన వసతులు కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తిచేయాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన అన్ని నివేదికలను నిర్దేశిత సమయంలో, నిర్దేశిత ఫార్మాట్లలో టి-పోల్ యాప్ ద్వారా సబ్మిట్ చేయాలి. అలాగే కౌంటింగ్ కేంద్రాలలో వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ హాల్ కూడా విశాలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు అంశాలపై సూచనలు సలహాలు చేశారు. ఎన్నికల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆన్నారు.

## స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం...

18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ రక్తదానానికి అర్హులే..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గాంధీనగర్ కాలనీకి చెందిన షేక్ ఆరిఫ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు లేవని పిలుపునివ్వడంతో మొదటిసారి రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్తనిల్వలు లేకపోవడం వలన పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువకులు స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ అర్హులనీ,ఆరోగ్యంగా ఉన్నవారు 65 సంవత్సరాల వరకు రక్తదానం చేయవచ్చని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు 28 రోజుల్లోనే మళ్లీ తిరిగి ఆ రక్తం మన శరీరంలో పునరుత్పత్తి కావడం జరుగుతుందని ఈ విషయం తెలియక చాలామంది రక్తదానం చేస్తే బలహీన పడతామనే అపోహాలో ఉన్నారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు రాకుండా ఉండే అవకాశం ఉందని ఎన్నో సర్వేలు తెలియజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సమధ్,టెక్నీషియన్లు ప్రమోద్,అరుణ్ లు పాల్గొనడం జరిగింది.

## అయ్యప్ప పూజకు ఆహ్వానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో అయ్యప్ప మండల పూజకు రావాలని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వానం పలికారు. అయ్యప్ప సేవా సంఘం నిర్వహకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కలిసి మండలపూజకు రావాలని కోరారు. ఈ నెల 19వ తేదీన అయ్యప్ప స్వామి 11వ మండలపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ యువజన నాయకులు కనపర్తి అరవింద్ కుమార్ , బల్ల శ్రీనివాస్ , పాండు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అమెరికా నుండి వచ్చి ఓటు వేసిన మేనమామ..

ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన కోడలు...

**లోకేశ్వరం డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని బాగాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఒక్క ఓటు తేడాతో ముత్యాల శ్రీవేద గ్రామ సర్పంచిగా విజయం సాధించారు. ఓటు వేసేందుకు అమెరికా నుండి వచ్చిన మేనమామ ముత్యాల ఇంద్రకరణ్ రెడ్డి ఓటు వేయడంతో పోటీ చేసిన కోడలు ముత్యాల శ్రీ వేద ఒక్క ఓటుతో విజయం సాధించడం జరిగింది. ఎన్నికల్లో 426 ఓట్లకు గాను 378 ఓట్లు పోలు అవ్వగా శ్రీవేద కు వచ్చిన ఓట్లు 189, ఆమెకు ప్రత్యర్థిగా పోటీ చేసిన హర్షన్ స్వాతికి 188 ఓట్లు రాగా ఒక్క ఓటు చెల్లలేదు....



## జగ్గయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్దాం....

పి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి పిలుపు.....



**చౌటుప్పల్ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన అమరజీవి నామ జగ్గయ్య ఆశయాల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని పిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి పిలుపునిచ్చారు. సోమవారం నాడు జగ్గయ్య 9వ వర్ధంతి సందర్భంగా ఆయన మారక చిహ్నానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్య జీవించినంత కాలం తన కష్టాన్ని నమ్ముకుని, ముగ్గురు కుమారులను, ఒక కూతుర్ని ఉన్నత చదువులు చదివించి, ప్రొఫెసర్ స్థాయికి తీసుకువెళ్లారని గుర్తు చేశారు. జగ్గయ్య గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎందరికో ఆదర్శప్రాయునిగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను నిజం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఆశ్రమ పీఠాధిపతులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే పైడి

నాయకులు, ప్రజలతో కలిసి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణానికి వచ్చిన 400 మంది సాధువులు, ఆశ్రమ పీఠాధిపతులకు పెర్కిట్ హైవే బ్రిడ్జి వద్ద సోమవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పూలు చల్లి స్వాగతం పలికారు. గోదావరి పరిక్రమణలో భాగంగా 400 మంది సాధువులు గోదావరి నది చుట్టూ పరిక్రమణ చేస్తూ ఆర్మూర్ కు చేరుకోవడంతో ఎమ్మెల్యేతో పాటు బిజెపి నాయకులు, వేలాదిమంది ప్రజలు, సాధువులు, ఆశ్రమ పీఠాధిపతులకు పూలు చల్లి స్వాగతం పలికారు. పెర్కిట్ నుంచి ఆర్మూర్ మీదుగా ఆలూరు వరకు రోడ్డుకు ఇరువైపులా నిలబడి మహిళలు మంగళ హారతులు ఇచ్చి సాధువులకు స్వాగతం పలికారు. జై జై రామ్ జై శ్రీరామ్ అంటూ భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## మావోయిస్టుల ఆస్తులను జప్తు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మావోయిస్టులను నిలువరించేందుకు ఏర్పాటుచేసిన ఆపరేషన్తో మావోయిస్టుల ఆర్థిక మూలాలను కేంద్రం దెబ్బతీసింది. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ 40 కోట్లు, ఢిల్లీ పోలీసు అధికారులు 40 కోట్లు, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ 12 కోట్ల విలువైన మావోయిస్టుల ఆస్తులను జప్తు చేశాయి. 2014లో నూట ఇరవై ఆరు జిల్లాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ఉండేవి. 2025 నాటికి 11 జిల్లాలే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా మిగిలాయి. 2025లో సుమారు 137 మంది నక్సలైట్లు హతమయ్యారు. అలాగే 862 మంది మావోయిస్టులు ఆయుధాలను వదిలి పోలీసులకు లొంగిపోయారు.....

## కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిఐటియు పిలుపు...



**యాదగిరిగుట్ట డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచుకునే వెసులుబాటు కల్పించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బురు సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి చెక్క రమేష్ లు అన్నారు. సోమవారం నాడు సిఐటియు జాతీయ మహాసభల సందర్భంగా జెండా పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూర్ గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీ పరిశ్రమ ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తూ, నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెలు చేసే హక్కును సైతం కోల్పోవడంతో పాటు కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే ప్రాథమిక హక్కును సైతం ఈ లేబర్ కోడ్లతో హరించి వేయడం జరుగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కార్మిక హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా కార్మికులు సంఘటితమై తమ హక్కులను సాధించుకొని, భవిష్యత్తు తరాలకు కార్మిక చట్టాలను అప్పజెప్పేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి టిఎన్టిఈసి రాష్ట్ర నాయకులు బాల నరసయ్య హాజరై సంఘీభావం ప్రకటించారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంధమల్ల మాతయ్య, పుప్పాల గణేష్, నాయకులు బోడ వెంకటయ్య, జాగిల్లపురం వెంకటేష్, జై శ్రీను, ఎస్కె అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు....

## క్రీడలతో తమ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి



**ఆలేరు డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** మేరా వ్యూభారత్ యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యతో ఆలేరు పట్టణ కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడలు ఆదివారం నుండి ప్రారంభమైన క్రీడలు సోమవారం నాడు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు మంద సోమరాజు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమలోని నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. తగ్గ ఆఫ్ వార్ విభాగంలో ప్రథమ స్థానంలో ఫ్రెండ్స్ క్లబ్ నిలువగా, ద్వితీయ స్థానంలో జేఎంజే ఉన్నత పాఠశాల బాలికలు నిలిచారు. కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతిని ఫ్రెండ్స్ క్లబ్ పాలేరు కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతిని కొలనుపాక గ్రామానికి చెందిన యువజన బాలలు కైవసం చేసుకున్నారు. షటిల్ బ్యాట్మెంటన్ బాలుల విభాగంలో పి రాహుల్ తేజ, పి చంద్రకుమార్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని జీ వైష్ణవి నిలువగా ద్వితీయ స్థానంలో వై అశ్విత నిలిచారు. 100 మీటర్ల పరుగు పందెంలో బాలుల విభాగంలో చందివేశ్వర్, తేజ, బాలిక విభాగంలో దీక్షిత, వై అశ్వితలు ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్ తేజ, చంద్రకుమార్, యాట సందీప్, కర్ణాకర్, వాసు, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## మాపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

- దళిత సంఘం నాయకులు ముద్ద పిచ్చయ్య-గుండె సుహాసిని



**భద్రాచలం, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సోమవారం ఓ మహిళ వీడియో చేసి ఆత్మహత్యయత్నం చేసిన సంఘటనలో దళిత సంఘాల మీద వస్తునటువంటి ఆరోపణల మీద స్పందించిన దళిత సంఘం నాయకులు మరియు ఎమ్మార్పీస్ నాయకురాలు మాపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారనీ సంబంధం లేని వారి గురించి ప్రచారం జరుగుతుంది అంటూ వెల్లడించారు.ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల ముందే వందమంది చూస్తుండగా మహిళనైన నాపై ఈ దాడి జరిగిందనీ మహాజన మహిళా సమైక్య భద్రాచలం మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని అన్నారు.నా ప్రమేయం ప్రత్యక్షంగా ఉన్న పరోక్షంగా ఉన్న పూర్తి ఆధారాలతో విచారించాలన్నారు.మరో ఆరోపణ ఎదుర్కొంటున్న దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ముద్ద పిచ్చయ్య మాట్లాడుతూ... దాడి జరిగిన ప్రదేశంలో సీసీ కెమెరాలు పరిశీలిస్తే వాస్తవాలు ఏంటో తెలుస్తాయని అటువంటి సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధంలేని నన్ను అనవసరంగా నా పేరును ప్రస్తావిస్తూ మేకల లత చేసిన ఆరోపణలపై వాస్తవం లేదని ఎమ్మార్పీఎస్ నాయకులతో గానీ ఆ సంఘం సభ్యులతో గానీ నాకు ఎటువంటి తగాదాలు లేవని అనవసరంగా లేనిపోని నిందలు నాపై మోపి నా పరువు తీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ నన్ను మానసికంగా బాధపడుతున్నారని పోలీసు వారు స్పందించి సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కణుకు శ్రీను, తోకల ప్రసాద్ పాల్గొన్నారు

## క్రీడలలో సత్తా చాటిన విఆర్ కళాశాల విద్యార్థులు



**ఆలేరు డిసెంబర్ 15.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు పట్టణ కేంద్రంలో మేరా యువభారత్ సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోవడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. కళాశాలకు చెందిన బైరి చండీశ్వర్ కబడ్డీలో ప్రథమ, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానాలని కైవసం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఊదరికి సాయికుమార్ పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. కనకాల రేఖ శ్రీ బ్యాడ్మింటన్ లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోగా కుంద్రెడ్డి లహరి పరుగు పందెంలో తృతీయ బహుమతులను గెలుచుకుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కళాశాల అధ్యాపకులతో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉప్పరి రాజు, పరుశరాములు, మధుసూదన్, వీరాచారి, కమలాకర్, కృష్ణ, రమేష్, సుభాష్, సునంద, లావణ్య, మానస, ఇందిరా, జాస్మిన్, సింధు, నర్మదా, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించా

-అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తా..

-మీ బిడ్డగా ఆశీర్వదించండి గ్రామాభివృద్ధి చేస్తా..

-ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థి లోక అశోక్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆర్మూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామాభివృద్ధి జరగాలంటే మీ బిడ్డగా ఆశీర్వదించి టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి అశోక్ రెడ్డి గ్రామస్తులను కోరారు. ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా లోక అశోక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నందున గ్రామస్తులందరూ ఓట్లేసి గెలిపిస్తే తాను ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ల మద్దతుతో ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. అదేవిధంగా సర్పంచ్ గా గెలుపొందితే అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేస్తానని అన్నారు. కాబట్టి గ్రామస్తులందరూ టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ప్రభుత్వ విప్ బీర్ల





**మోటకొండూర్ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా గడ్డగొల్లలబాయి , దురుసుగాని పల్లి, వర్టూరూ, సికిందర్ నగర్, మూట కొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామాలలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## రాజకీయాలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య...



**ఆలేరు డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** రాజకీయాలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడం గ్రామంలో డిసెంబర్ 11న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దూసరి స్వప్న మురళి గౌడ్ ఓటమి చెందిన విషయం తెలుసుకున్న ఆయన స్వప్న మురళి గౌడ్ నివాసానికి వెళ్లి, ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎ ఎజాజ్, ముదిగొండ శ్రీకాంత్, గుండ్లగూడెం మాజీ సర్పంచ్ దూసరి విజయ ఆంజనేయులు, రాములు, తదితరులు పాల్గొన్నారు....

## ఉన్నతనంగా ఎన్నికైన సర్పంచ్ బోరిలాల్ ను సన్మానించిన ప్రభుత్వ విప్



**ఆలేరు డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కందిగడ్డ సర్పంచ్ గా విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బోరిలాల్ నాయక్ ను సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అభినందించారు. అనంతరం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గుండ్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 1, 6 వార్డులలో విజయం సాధించిన రేణుక శివ నాయక్, గంగోత్రి క్రాంతి నాయకులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## మూడవ దశలో మూడవ ర్యాండమైజేషన్

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి పూర్తి ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మూడవ ర్యాండమైజేషన్ కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షం లో నిర్వహించారు . ఈ సందర్భంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేబాన్సువాడ నియోజక వర్గంలోని 8 మండలాలుబాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్ పెద్దకోడ్ పగల్ మండలాలకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది య్నొక్క మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జనరల్ అబ్సర్వర్ సమక్షం లో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్ , %జూూ%, రఘునందన్ , %టూూ% శివకుమార్ , జిల్లా పంచాయతీ అధికారి , కంప్యూటర్ ఆపరేటర్లు,తదితరులు పాల్గోన్నారు.

## రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్... ఈనెల 31 వరకే గడువు, లేకపోతే రేషన్ బంద్...!




**కొత్తగూడెం,డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు తెలంగాణ పౌరసరఫరాల శాఖ తాజాగా కీలక హెచ్చరిక జారీ చేసింది.రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీ ఒక్క సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు తేల్చి చెప్పారు.గత 2 ఏళ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ.. చాలా మంది కార్డుదారులు ఇప్పటికీ పూర్తి చేయకపోవడంపై అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.డిసెంబర్ 31వ తేదీ లోపు మిగిలిన వారందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ గడువు విధించింది. ఈనెల 31వ తేదీ లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయని యూనిట్ల రేషన్ సరఫరాను నిలిపివేస్తామని.. వారి రేషన్ కోటా రద్దు అవుతుందని అధికారులు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## అసభ్యంగా ప్రవర్తించిన కూరగాయల వ్యాపారిపై కేసు నమోదు



**హైదరాబాద్ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని నారాయణగూడ లో మహమ్మద్ వాసిక్ అనే గురజాల వ్యాపారిపై పోలీసులు కిట్టి కేసు నమోదు చేశారు. రెండు రోజుల క్రితం వాసిక్ తన ప్రైవేటు భాగాలను చేతులతో తాకి, అదే చేతులతో కూరగాయలను ముట్టుకున్న దేశాన్ని స్థానికులు వీడియో తీసి, సామాజిక మాధ్యమాలలో పెట్టడంతో స్పందించిన నారాయణగూడ పోలీసులు వాసిక్ ను అరెస్టు చేశారు. ఈ కేసు విచారించిన న్యాయస్థానం ఐదు రోజుల జైలు శిక్షతోపాటు 2500 రూపాయల జరిమానా విధించింది....

## రెండు మండలాలకు బిఆర్ఎస్ అధ్యక్షుల నియామకం

-మాక్లూర్ మండల అధ్యక్షునిగా గోపు రంజిత్..

-డొంకేశ్వర్ మండల అధ్యక్షునిగా నక్కల భూమేష్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్. అధికారంలో లేకున్నా కష్ట కాలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న వారికి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాక్లూర్, డొంకేశ్వర్ మండలాలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ సోమవారం నియామక పత్రాలను జారీ చేశారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ, సోదరుడు గోపి గుంజిలి సర్పంచ్ గా 546 ఓట్ల మెజారిటీతో గెలుపు కోసం కృషిచేసిన గోపు రంజిత్ ను మాక్లూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా, పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ నాయకుడు నక్కల భూమేష్ ను డొంకేశ్వర్ మండల అధ్యక్షునిగా నియమించారు. బిఆర్ఎస్ పార్టీ మరోపేతం కోసం, అధికారంలో లేకున్నా కష్ట కాలంలో పని చేసిన వారికే సముచిత స్థానాలు వరిస్తాయని జీవన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా నియామకమైన గోపు రంజిత్, నక్కల భూమేష్ లను అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటు గల్లంతు



**తుర్కపల్లి డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి పడిన ఓటు గల్లంతు అయింది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన అభ్యర్థికి పోలైన సమాన ఓట్లు రావడంతో ఎన్నికల అధికారులు టాస్ వేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని విజేతగా ప్రకటించారు. మరుసటి రోజు కౌంటింగ్ రూమ్ కిటికీ బయట బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి పడిన ఓటు కనిపించడంతో పలు అనుమానాలకు తావు ఇచ్చినట్లు అయ్యింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పలుగుల ఉమారాణి జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, లభించిన ఓటుతో పాటు ఎన్నికల అధికారులను కలుస్తానని తెలిపారు. గ్రామంలో 1236 ఓట్లు పోలవ్వగా, రెండో వార్డులో 1019 ఓట్లు పోలైనప్పటికీ 118 బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఎన్నికల అధికారులు చూపించాలని చెప్పారు. ఈ విషయంపై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని హెచ్చరించారు.....

## మావోయిస్టుల డాక్యుమెంట్ బట్ట బయలు



**ఆలేరు డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** మావోయిస్టు పార్టీకి సంబంధించిన కీలకమైన అంతర్గత డాక్యుమెంట్లు వెలుగులోకి వచ్చాయి. నాలుగు సంవత్సరాల విరామం అనంతరం 2024లో నిర్వహించిన మావోయిస్టు పార్టీ పోలీసుల సమావేశానికి సంబంధించిన ఈ డాక్యుమెంట్లలో అనేక సంచలనాత్మక అంశాలు, పార్టీ బలహీనతలపై తీవ్ర ఆత్మ విమర్శ ఉన్నట్లు సమాచారం. ఆయుధాలు వదిలేసి ప్రజల్లోకి వెళ్లాలి అనే కీలక అంశం ఈ డాక్యుమెంట్ల ద్వారా పార్టీ శ్రేణులకు చేరింది. ఈ అంశాన్ని 2024లో పార్టీ కమిటీలకు పోలిట్ బ్యూరో పంపించినట్లు స్పష్టం అవుతుంది....

## ప్రభుత్వ విప్ ను కలిసిన సర్పంచ్ సుధారాణి





**ఆలేరు డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి సోమవారం నాడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ ఏనేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు మీ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ యాదవ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## తుమ్మలపల్లి ఉప సర్పంచ్ గా నిర్మల-లక్ష్మణ్ ఏకగ్రీవ ఎన్నిక...!



**చండూరు మండలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరిన సందర్భంగా తుమ్మలపల్లి ఉపసర్పంచ్ 2వ వార్డు సభ్యులు కురుపాటి నిర్మల-లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు....వార్డు సభ్యులు ఏకతాటిపై ఆయనను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.నిర్మల-లక్ష్మయ్య మాట్లాడుతూ..తనను ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన హామీ ఇచ్చారు.. అదేవిధంగా మా విజయానికి కృషి చేసి, సహకరించిన బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్ రావు సార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## జైత్ర యాత్రను తలపించిన కాంగ్రెస్ ప్రచార యాత్ర...!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**నల్గొండ జిల్లా డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** గుర్రంపోడ్ మండలం లోని వివిధ గ్రామాల్లో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం(క్యాంపెయిన్)నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత.. ప్రచారంలో భాగంగా జిన్నాయి చింత,మక్కపెల్లి,శకజిపురం, పాషావారిగూడెం,కల్వపల్లి,గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా పున్న కైలాస్ నేత మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ను గెలిపించాలని కోరారు.అభివృధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రేవంత్ రెడ్డి సీఎం గా అన్నివర్గాల అభివృద్ధి కోసం పట్టుపడుతున్నారని ఓటు కాంగ్రెస్ కి వేయాలని విన్నవించారు...ఈ కార్యక్రమంలో మండల్ పార్టీ ప్రెసిడెంట్ తగుల సార్వయ్య యాదవ్,మాజీ జడ్పీటీసీ గాలి రవి,వెంకటేశ్వర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,అశోక్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మంచికంటి వెంకటేశ్వర్లు..

## వంపుగూడను డివిజన్ గా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు...!

మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్



**కాప్రా డివిజన్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** వంపుగూడను ప్రత్యేక డివిజన్ గా ప్రకటించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కాప్ర డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పత్తి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయానికి సహకరించిన మంత్రులు శ్రీధరుబాబు, పొన్నం ప్రభాకర్, అద్లూరి లక్ష్మణ్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రితం, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి కి కూడా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా పత్తి కుమార్ మాట్లాడుతూ, వంపుగూడను డివిజన్ ప్రకటించడం వల్ల ఇప్పటివరకు మారుమూల ప్రాంతంగా ఉన్న తమ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, మౌలిక వసతులు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు...

## వెల్మకన్నె గ్రామ నూతన సర్పంచ్ సన్మానించిన : భీమనపల్లి లింగస్వామి...!



**గట్టుప్పల్ మండలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ వారి సతీమణి రావుల స్వప్న వెల్మకన్నె గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికలలో 470 ఓట్లతో అఖండమైన విజయం సాధించినందుకు...వెల్మకన్నె గ్రామ ప్రజలు చాలా సంతోషకరమైన తీర్పుని ఇచ్చినారు..గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామని రావుల స్వప్న రవి..ప్రజలకు మేమున్నాము అంటూ ధైర్యం చెప్పడం జరిగినది.. గట్టుప్పల్ మండలం ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి, వెల్మకన్నె గ్రామ నూతన సర్పంచ్ గా గెలుపొందిన రావుల రవి స్వప్న మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాలవేసి శాలువతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది..గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామని మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని ఆదర్శం తీసుకుంటూ గ్రామ అభివృద్ధి ముఖ్య ఉద్దేశమని తాను మాటల్లో చెప్పడం జరిగినది...

## గట్టుప్పల్ గ్రామ నూతన సర్పంచ్ ను సన్మానించిన : కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...!



**గట్టుప్పల్ మండలం డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గట్టుప్పల్ గ్రామంలో 764 ఓట్లతో ఆవారా శ్రీనివాస్ పైన అఖండ మెజార్టీ గెలుపొందినందిన కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండలం అధ్యక్షులు నామని జగన్నాథం గెలుపొందారు.. వారి విజయం సంతోషకరమైన విషయం అని,నామని జగన్నాథంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపిన వెల్మకన్నె గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ నూర్ మొహమ్మద్,కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండలం ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి,భీమనపల్లి నరసింహ,భీమనపల్లి మల్లయ్య,భీమనపల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు...

## మూడవ విడతలో 12 మండలాల్లో పోలింగ్

-ఆర్మూర్ డివిజన్ లో మొత్తం 165 సర్పంచ్ స్థానాలు..

-19 ఏకగ్రీవం -146 సర్పంచ్ స్థానాలకు-562 పోటీదారులు..

-మొత్తం వార్డులు 1620, ఏకగ్రీవమైనవి 490..

-1130 వార్డులకు 3382 అభ్యర్థులు పోటీ..

-మొత్తం ఓటర్లు 3,06,795

-పోలింగ్ కేంద్రాలు 1490..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, డివిజన్ లోని ఆర్మూర్, ఆలూరు, నందిపేట్, డొంకేశ్వర్, బాల్కొండ, మెండోరా, ముప్కాల్, ఏర్గట్ల, వేల్పూర్, మోర్తాడ్, భీంగల్, కమ్మర్పల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం మూడవ విడత ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డివిజన్లోని 3,06,795 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీనికోసం ఎన్నికల అధికారులు 1490 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 2278 ఓపిఓలను, 58 మైక్రో అబ్జర్వర్లు, 38 మంది జోనల్ అధికారులను నియమించారు, 51 వెబ్ క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించా

-అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తా..

-మీ బిడ్డగా ఆశీర్వదించండి గ్రామాభివృద్ధి చేస్తా..

-ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థి లోక అశోక్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆర్మూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామాభివృద్ధి జరగాలంటే మీ బిడ్డగా ఆశీర్వదించి టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి అశోక్ రెడ్డి గ్రామస్తులను కోరారు. ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా లోక అశోక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నందున గ్రామస్తులందరూ ఓట్లేసి గెలిపిస్తే తాను ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ల మద్దతుతో ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. అదేవిధంగా సర్పంచ్ గా గెలుపొందితే అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేస్తానని అన్నారు. కాబట్టి గ్రామస్తులందరూ టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురి సస్పెండ్....



**ఆలేరు డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 11న జరిగిన పంచాయతీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన ఆరే రాములు, పాండు, కరికే మల్లేశంలను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కరికే మల్లేష్ ప్రకటించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పరిదే మమత సంతోష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు విజయం సాధించడాన్ని స్వాగతిస్తూ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పనిచేసిన నాయకులకు, బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## నేడే విజయ్ దివాస్...

కవి,లెక్చరర్ ఉమాశేషారావు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగానిలిచేరోజు.1971 లో భారత్ పాకిస్తాన్ యుద్ధం లో భారత సాయుధ దళాలు ఘన విజయం సాధించిన రోజే డిసెంబర్ 16.ఈ విజయంతో తూర్పు పాకిస్తాన్ విడిపోయి బంగ్లాదేశ్ అనే స్వతంత్ర్య దేశంగా అవతరించింది.ఈ యుద్ధంలో భారత సైన్యం అసాధారణ ధైర్యసాహ సాలు ప్రదర్శించింది.వేలాది మంది సైనికులు తమ ప్రాణా లను దేశం కోసం త్యాగం చేశా రు.వారి త్యాగలఫలితంగానే భారతదేశానికి గొప్ప గౌరవం లభించింది.ఈ విజయాన్ని పురస్కరించుకొని సైనికులను స్మరించుకుంటు దేశవ్యాప్తంగా నివాళులు అర్పిస్తారు.మన సైనికుల ప్రాణత్యాగల వల్ల తూర్పు పాకిస్తాన్ ప్రజల కాంక్ష నెరవేరి ప్రపంచపటంలోబంగ్లా దేశ్ఏర్పాటుఅయ్యింది.అందుకేబంగ్లాదేశీయులుస్వేచ్ఛ,స్వాతంత్ర్యం విలువలను పొందిన రోజు.అందుకే వారు దీనిని జాతీయ పండుగ గా మరియు జాతీయ దినోత్సవంగాజరుపుకుంటారు.ఈ విధంగా డిసెంబ ర్ 16 దేశ భక్తి,త్యాగానికి ప్రతీ కగా నిలిచిన రోజు.మనందరి బాధ్యత సైనికుల త్యాగాలను గుర్తించుకోవడం,స్మరించుకోవడం పౌరులందరి బాధ్యత

## సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను నేడు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు స్థానిక రాజారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన బీజేపీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం సన్మానం చేయటం జరిగింది. కార్యక్రమంలో మొదట ఓటమి కి గల కారణాలను, గ్రామాల పరిస్థితులను పోటీ చేసిన అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం లేకుండా ప్రజా సేవ చేసే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చిన వారిని గెలిపించుకోవాలని ప్రయత్నంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులలో గెలుపొందిన వారికి శుభాకాంక్షలు అని, ఓడిన వారు కూడా అధైర్య పడొద్దు అని అన్నారు. డబ్బు, మద్యం లేకుండా గెలిస్తే తన 5 ఏళ్ల పదవి కాలంలో ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందని, అందుకే బీజేపీ బలపరిచిన అభ్యర్థుల మద్యం, డబ్బు లేకుండా సర్పంచ్ ఎన్నికల్లో పోటో చేసే ప్రయత్నం చేశారని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే %పీటుజ,్గాజ% ఎన్నికల్లో కూడా పోటీ చేసి ప్రజల వద్దకు వెళతామని అన్నారు. అవినీతి రహిత కామారెడ్డి కోసం చేసే ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు తప్పవని అన్నారు. ఏది ఏమైనా. ప్రజా తీర్పును శిరసావహిస్తామని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లో గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువా తో సన్మానం చేశారు.

## కూతురు సర్పంచ్, తండ్రి ఉపసర్పంచ్ గా ఎన్నిక



**జనగామ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారంనాడు జరిగిన రెండోదశ ఎన్నికలలో జనగామ జిల్లాలోని వెంకిర్యాల గ్రామంలో కూతురు సర్పంచుగా, తండ్రి ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు. బిజెపి బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్గా విజయం సాధించారు. ఉప సర్పంచ్ ఎన్నికలలో వార్డు సభ్యులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సమానంగా మద్దతు ఉండడంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును తండ్రి నరసయ్య (బిఆర్ఎస్ మద్దతుదారుడు) ఓటు వేయడంతో ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు.....

## నూతన కమిషనర్ ను కలిసిన మట్టెల శ్రావణ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గ్రేడ్ వన్ ఆఫీసర్ శ్రావణిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, 24వ వార్డు ఇంచార్జ్ మట్టల శ్రావణ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని మట్టెల శ్రావణ్ కుమార్ కమిషనర్ ను కోరారు.

# సర్పంచుగా విజయం సాధిస్తే గ్రామ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హామీ....

**మోటకొండూర్ డిసెంబర్ 15. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 17న జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో తనను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే, గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ ప్రజలకు హామీ ఇచ్చారు. సోమవారం నాడు ఆమె అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మండల కేంద్రాన్ని రంగాలలో అభివృద్ధి చేసి, భవిష్యత్తు తరాలకు ఆదర్శ గ్రామంగా అందించాలని దృఢ సంకల్పంతో ప్రజల ముందుకు వచ్చానని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, చేతలలో చూపించే నిబద్ధత తనకు ఉందని చెప్పారు. టౌన్ ప్లానింగ్ కమిటీ ఏర్పాటు చేసి మోటకొండూర్ ను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించానని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీకి సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, విద్యుత్తు సౌకర్యం, త్రాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతానని వివరించారు. గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన స్మశాన వాటికల అభివృద్ధి కోసం కృషిచేసి, పూర్తి సౌకర్యాలతో



ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. మాలుగడ్డ చౌరస్తాలో ప్రభుత్వ విప్ బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాల తరహాలో మరిన్ని ఏర్పాటు చేసి, నూతన కాలనీ, కమ్యూనిటీ హాల్లో పనిచేయని వాటర్ ప్లాంట్ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తూ, అవసరమైన చోట్ల నూతనంగా ఏర్పాటు చేసేందుకు పనిచేస్తానని తెలిపారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతో పండుగలను ఘనంగా నిర్వహించి, నూతన దేవాలయాల నిర్మాణం కోసం ఆర్థిక సహకారం కోసం పనిచేస్తానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య సర్పంచ్ గా ప్రతి గ్రామస్తులతో సమన్వయం చేసుకుంటూ, రాజకీయపక్షపాతం లేకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గ్రంథాలయం, ఓపెన్ జిమ్, క్రీడా మైదానాల సమీకరణ, క్రీడలకు, విద్యకు ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తానని చెప్పారు. గ్రామంలో వ్యాపారస్తులు, ఉద్యోగుల సంరక్షణ కోసం కృషి చేస్తూ, ఎలాంటి వేధింపులు లేకుండా పూర్తి సహకారం అందించి, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తానని అన్నారు. ప్రభుత్వ సౌకర్యాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో అభివృద్ధి పనులను చేపట్టి, నూతనంగా మంజూరు అయిన తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో భవనం, బ్రాంచ్ పోస్ట్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు పనిచేస్తానని తెలిపారు. గ్రామంలో పెద్ద పైపులతో శాశ్వత అంతర్గత మురుగు కాలువల నిర్మాణం చేపట్టి, ఊరుకు నీరును గ్రామ వెలుపలికి పంపించి, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మోటకొండూరును రూపొందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని చెరువు సుందరీ కరణ, నీటి నిలువ సామర్థ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణ, గ్రామ జీవనాధారమైన చెరువుగా రూపొందించేందుకు ముందుకు వెళ్తానని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు రాయకుంటపల్లి తో పాటు లింకు రోడ్లు కాటపల్లి నుండి మోటకొండూర్, మోట కొండూర్ నుండి వంగపల్లి వరకు డబుల్ రోడ్ల నిర్మాణం, మోటకొండూర్ నుండి చీమల కొండూరుకు వెళ్లే దారిలోని మధ్యలో గల బ్రిడ్జిల నిర్మాణం, త్రిబుల్ ఆర్ కు సమీపంలో యువతకు ఉపాధి, విద్య, ఉద్యోగాలతో మండల కేంద్రాన్ని వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరారు....

## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం
### ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





డోన్, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం డోన్ పట్టణంలోని పాతపేట పూల మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి మరియు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు సేవలు తెలుగు జాతి చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన త్యాగమే రాష్ట్ర విభజనకు బాటలు వేసిందని, యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అమరజీవికి ఘన నివాళులు అర్పించారు.

## సచివాలయాలపై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ





డోన్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : డోన్ పట్టణంలోని పాతపేట నందు ఉన్న 4వ మరియు 5వ సచివాలయాలను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని, సంబంధిత రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. సేవల నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా ప్రజలు సకాలంలో, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందుకునేలా అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పాత మున్సిపల్ భవనాన్ని కూడా పరిశీలించి, భవనం స్థితిగతులు, అవసరమైన మరమ్మతులపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

### ఇవ్వబడిన సమాచారం ఆధారంగా హెడ్డెన్ ం డేట్‌లైన్‌తో పూర్తి వార్త సిద్ధం చేశాను. మీరు నేరుగా పత్రిక/వాట్సాప్ న్యూస్‌కు ఉపయోగించుకోవచ్చు.

**డోన్ నుంచి శబరిమలకు మహా పాదయాత్ర ప్రారంభం**

**ఇరుముడి కట్టుకుని అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరిన మాలదారులు**



డోన్ డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం నుంచి గురుస్వాముల ఆధ్వర్యంలో మాలదారులు ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి మహా పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తి శ్రద్ధల మధ్య పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. పట్టణానికి చెందిన మాలధారులు, అయ్యప్ప స్వామి భక్తులు భక్తి కీర్తనలు ఆలపిస్తూ పాదయాత్రికులను ఊరు పొలిమేర వరకు ఘనంగా సాగనంపారు. శబరిమల వరకు పాదయాత్రగా వెళ్లేందుకు దాదాపు నెల రోజుల సమయం పడుతుందని, ఈ ప్రయాణంలో అనేక కష్టాలు, వ్యయ ప్రయాసలు ఎదురైనా అయ్యప్ప స్వామి కృపతో ముందుకు సాగుతామని మాలదారులు తెలిపారు. సంక్రాంతి పర్వదినాన అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం చేసుకోవడమే తమ లక్ష్యమని గురుస్వామి రఘు తెలిపారు. ఈ పాదయాత్రతో డోన్ పట్టణం భక్తి వాతావరణంతో మారుమోగింది.

## మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలి.. సిపిఐ



వెల్దుర్తి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : స్థానిక వెల్దుర్తి సిపిఐ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది వెల్దుర్తి సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇలా మధ్య సమన్వయ లోపంతో మరియు రాజకీయాల జోక్యం వల్లన పెట్టి చిన్నపాటి వేతనాలతో చాలీచాలని పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాన్ని పోషించడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉంటుంది. కావున రాజకీయాలు పక్కన పెట్టి పారిశుద్ధ కార్మికులను ఆదుకోవాలని వారన్నారు పారిశుద్ధ పని చేసే వాళ్లందరూ ఎస్సీ కులానికి చెందిన వాళ్లు కాబట్టి రానున్న క్రిస్మస్ పండగ సందర్భంగా ఏడు నెలల వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు పారిశుద్ధ కార్మికులు పని చేయకపోతే వెల్దుర్తిలో డ్రైనేజీలు లేక, వీధి దీపాలు వెలగక, వార్డులలో చెత్త పేరుకుపోయి ప్రజలు అనారోగ్య పాలు అవుతారు కావున పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పారిశుద్ధ కార్మికులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బి కృష్ణ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు సిపిఐ మండల నాయకులు డి రాజు వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడడం జరిగింది.

## ప్రేమ, శాంతి, కరుణ సమ్మిళితం క్రిస్మస్ పండుగ

**జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్.**




కర్నూలు, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : ప్రేమ, శాంతి, కరుణ సమ్మిళితం క్రిస్మస్ పండుగ అని, క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "క్రిస్మస్" పండుగ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "హై-టీ" కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ అనే పండుగ ఒక మతానికి సంబంధించిన పండుగ కాదని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ అన్నారు.. పరస్పరం ప్రేమతో, శాంతి తో నడుచుకోవాలన్న ఏసుక్రీస్తు బోధనలను పాటించాలని మంత్రి సూచించారు. కర్నూలు జిల్లాలో 129 పాస్టర్ లకు 7 నెలల గౌరవ వేతనాన్ని 45,15,000/- లను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.. జిల్లాలో 182 లక్షల రూపాయల విలువ చేసే చర్చి కి సంబంధించిన ప్రతిపాదనలు జిల్లా నుండి పంపడం జరిగిందన్నారు.. నగరంలో బీసీ, కాపు భవనాలకు , మైనారిటీకి సంబంధించిన యూనివర్సిటీ కి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, అదే విధంగా నగరంలో క్రైస్తవులకు ఏ పని చేస్తే బాగుంటుందనే దాని మీద క్రైస్తవ సోదరులు చర్చించి తన దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే అందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు.. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఏసుప్రభు జీవితమే మానవాళికి ఒక సందేశం అన్నారు. ఎదుటివారిని ఎలా ప్రేమించాలి, సాటివారి పట్ల ఎలాంటి కరుణ కలిగి ఉండాలి అనే విషయాలను ప్రభువు బోధనల ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతరులతో సమన్వయంగా ఎలా జీవించాలి, సమాజంలో సహాయం అవసరమైన వారికి ఎలా సహాయం చేయాలి వంటి విలువలు ఏసుప్రభు జీవితంలో స్పష్టంగా కనిపిస్తాయన్నారు. ఇవన్నీ ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో ఆచరించాల్సిన విషయాలన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ ప్రజలు అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు.. యేసుప్రభువు బోధనలు ప్రేమ, కరుణ, సేవ భావనతో నిండి ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఆచరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు.. అనంతరం క్యాండిల్ లైట్ సర్వీస్ మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బొందిల్ల కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, మైనారిటీ సంక్షేమ అధికారి సబీహా పర్వీన్, క్రైస్తవ మత పెద్దలు, సీనియర్ పాస్టర్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావం తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరం



**ఒత్తిడిని జయించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**

నంద్యాల, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావాన్ని తగ్గించి, మానసిక ఒత్తిడిని జయించేలా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలు మరియు ఆత్మహత్యల నివారణకు సంబంధించి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఎంసి) ఏర్పాటు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, ఆత్మహత్యలను నివారించేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి స్థాయిని అంచనా వేయడంతో పాటు, అవసరమైన సమయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు అందించాల్సిన మద్దతు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడానికి కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అదే విధంగా క్యాంపస్‌లలో ర్యాగింగ్ వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి పెంపొందించాల్సిన



అవసరం ఉందన్నారు. చదువుతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు మరియు సహపాఠ్య కార్యకలాపాల వైపు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అధిక ఒత్తిడి పెట్టకుండా, వారికి నచ్చిన రంగాల్లో ప్రతిభ కనబర్చేందుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. కళాశాలల్లో విద్యార్థులను పోల్చడం లేదా గ్రేడింగ్ చేయడం కాకుండా, అందరినీ సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పీఎస్సీ %ం% కెవిఎస్సీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. శశికళ, అదనపు ప్రభుత్వ న్యాయవాది ఏ. వెంకటేశ్వర్లు, డీఈఈఓ శంకర్ నాయక్, బాలల సంరక్షణ అధికారి డి. స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మియావాకి వనసంరక్షణ రెండో దశ విజయవంతం

**అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ విజయకుమార్**




కర్నూలు, డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మియావాకి వనసంరక్షణ రెండో దశ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ విజయకుమార్ తెలిపారు. సోమవారం సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఆర్‌ఈపీఎల్ సంస్థ, మేకింగ్ ది డిఫరెన్స్ (%మీఞ%) ఎన్‌జీఓతో కలిసి నన్నూరు సమీపం వద్ద మియావాకి వనసంరక్షణ %-% రెండో దశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మియావాకి వనసంరక్షణ %-% రెండో దశ కార్యక్రమంలో భాగంగా సుమారు 14,000 మొక్కలు నాటడం జరిగిందన్నారు.. వనసంరక్షణ కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపొందడంతో పాటు జీవ వైవిధ్యాన్ని సంరక్షించడమే లక్ష్యంగా చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు మనకు ఆక్సిజన్ అందించడం, కార్బన్ డయాక్సైడ్‌ను శోషించడం, గాలి మరియు శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం, భూగర్భ జలాల సంరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.. ప్రత్యేకంగా మియావాకి విధానంలో నాటిన మొక్కలు తక్కువ కాలంలోనే ఘనమైన అడవిగా మారి, పక్షులు, సీతాకోకచిలుకలు, చిన్న జీవులకు ఆశ్రయం అందించి జీవ వైవిధ్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు... విద్యార్థులు చిన్న వయసు నుంచే మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటు పెంపొందించుకోవాలని, తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని సూచించారు. ఆర్‌ఈపీఎల్ హెచ్ మదన్ మోహన్ వంగర మాట్లాడుతూ మియావాకి వనసంరక్షణ విధానం పట్టణాలు మరియు రహదారి పరిసర ప్రాంతాల్లో తక్కువ స్థలంలో ఎక్కువ పచ్చదనాన్ని వేగంగా సృష్టించగల అత్యంత ప్రభావవంతమైన విధానం అని తెలిపారు. ఈ విధానంలో నాటిన మొక్కలు సాధారణ వనసంరక్షణతో పోలిస్తే 10 రెట్లు వేగంగా పెరిగి 30 రెట్లు ఎక్కువ సాంద్రతతో ఘనమైన అడవిగా మారుతాయని వివరించారు.మియావాకి వనాలు ఆక్సిజన్ ఉత్పత్తిని పెంచడం, కార్బన్ ఉద్గారాలను శోషించడం, గాలి మరియు శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం, అలాగే రహదారి పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇది పక్షులు, కీటకాలు, చిన్న జంతువులకు ఆశ్రయంగా మారి జీవ వైవిధ్యాన్ని పెంచుతుందని, భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. మొదటి దశలో నాటిన మియావాకి వనం విజయవంతంగా పెరిగిన ప్రాంతాన్ని విద్యార్థులకు చూపించి, ఈ విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణ ఎంత ప్రభావవంతంగా సాధ్యమవుతుందో ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆర్‌ఈపీఎల్ సిబ్బంది, అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు, మరియు నన్నూరు జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు స్వచ్ఛందంగా ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో %మీఞ% వ్యవస్థాపకులు దీపక్ విశ్వకర్మ, జెడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు..

## బావుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

**నగరపాలక అధికారులకు మంత్రి టీజీ భరత్ ఆదేశం**

**జొహరాపురం శివార్లలోని మూడు బావుల పరిశీలన**




కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : నగరంలోని జొహరాపురం శివార్లలో ఉన్న మూడు పురాతన బావులను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం జొహరాపురం సమీపంలోని తెప్పెలోని బావి, చెన్నకేశవ ఆలయం వద్ద ఉన్న బావి, నర్సప్ప బావులను మంత్రి నగరపాలక సంస్థ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణతో పాటు నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఈ బావులను అభివృద్ధి చేయాలని మంత్రి సూచించారు. బావుల ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, చుట్టుపక్కల పరిసరాలు, ప్రజలకు చేరువయ్యే అవకాశం వంటి అంశాలను మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ బావులకు చారిత్రక ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. బావుల అభివృద్ధిలో భాగంగా శుభ్రత, భద్రత, సౌందర్యాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచాలని మంత్రి సూచించారు. బావుల లోపల మట్టితీత, పిచ్చి మొక్కలు తొలగించడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడం, రక్షణ గోడలు, సురక్షిత ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పచ్చదనం పెంచేలా ల్యాండ్‌స్కేపింగ్, వాకింగ్ ట్రాక్‌లు, కూర్చునే సదుపాయాలు, సమాచార బోర్డులు ఏర్పాటు చేసి కుటుంబాలతో కలిసి సందర్శించేలా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నగరంలో ఏ.క్యాంపు నుంచి కిమ్స్ ఆసుపత్రి వరకు ఉన్న విభాగిని అభివృద్ధి చేసి సుందరీకరించాలని మంత్రి సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తూనే, పరిసర ప్రాంతాలు ఆకర్షణీయంగా కనిపించేలా శాశ్వత అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి అనేది మౌలిక వసతులతో పాటు పర్యాటక అవకాశాలను పెంచే విధంగా ఉండాలన్నారు. సంప్రదాయ బావులను పర్యాటక కేంద్రాలుగా మార్చడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగే ప్రదేశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న సంప్రదాయ జల వనరులను పరిరక్షిస్తూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. జొహరాపురం శివార్లలోని మూడు బావులను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రి సూచనల మేరకు భద్రత, సౌందర్యం, ప్రజలకు ఉపయోగకరత అనే మూడు అంశాలను కేంద్రంగా చేసుకుని పనులు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్, డిఈఈ క్రిష్ణత, ఏఈ జనార్దన్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అంగన్వాడి టీచర్ లకు సెల్ ఫోన్ ల పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**





కర్నూలు , డిసెంబర్ 15 (అఖండ భూమి న్యూస్) : అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అందించిన శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. జిల్లా లో ఉన్న అంగన్వాడీ టీచర్ లు 1886 మందికి, సూపర్వైజర్ లు 73 మందికి, బ్లాక్ లెవెల్ లో 9 మంది కోఆర్డినేటర్ లకు కలెక్టర్ శాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడే విధంగా పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్వంతం ఉన్న చోట కిచెన్ గార్డెన్ తయారు చేసి, ఆకు కూరలు పండించి, పిల్లలకు ఇచ్చే భోజనం తయారుచేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం గల పిల్లలను ఏవిధంగా గుర్తిస్తారు? వారి ఆరోగ్యం కొరకు ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు..పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలన్నారు.. పిల్లలు పరిశుభ్రం గా ఉండాలని, వారి ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎత్తులు , బరువులను పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి విజయ మాట్లాడుతూ... జిల్లాలో 1978 మందికి శాంసంగ్ 5జి ఫోన్ లను ప్రభుత్వం అందించిందని, ఫోన్ లలో ఉన్న యాప్ లపై, ప్రతిరోజు వారు చేయవలసిన కార్యకలాపాలపై కూడా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి. విజయ, సి.డి.పి.ఓ. అనురాధ , రాజేశ్వరి , సూపర్వైజర్ అనూష , కో ఆర్డినేటర్ బాలు , అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by "MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2 "Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomiteluguddaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559